



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక :21 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం గురువారం 26 సెప్టెంబర్ 2024 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :21 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM THU 26 SEPTEMBER 2024 PRICE : 5/- RS

*Simultaneously Published form Visakhapatnam, Kakinada, Ongole Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Prakasam, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur*

## పిల్లల కోసం నీళ్లు అడిగితే ఇవ్వలేని పరిస్థితి చూశా..

### వరదలపై సీఎం చంద్రబాబు ప్రెస్ మీట్

- తన జీవితంలో అలాంటి విపత్తును ఎన్నడూ చూడలేదన్న చంద్రబాబు
- ఓ పక్క క్లౌడ్ బరస్ట్.. మరోవైపు బుడమేరు వరద
- విపత్తులను హ్యాండిల్ చేయడంలో కొత్త ఒరవడి సృష్టించాం

**పెన్ పవర్ డెస్క్:** 'మూడు రోజులుగా మంచినీళ్లు లేవు.. పిల్లల కోసం మీరు నీళ్లు పంపించగలరా' అంటూ వరద బాధితులు అడిగితే ఓ సీఎంగా మంచినీళ్లు పంపించలేని పరిస్థితిని ఎదుర్కొన్నానంటూ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. విజయవాడలో వరద బాధితులకు ఆర్థిక సాయం అందజేసేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అధికార యంత్రాంగంతో పాటు తాను కూడా స్వయంగా వెళ్లి వరద బాధితులను కలిశానని చెప్పారు. బాధితులు పెద్ద కోరికలు అడగలేదని, తాగడానికి అది కూడా పిల్లల కోసం మంచినీళ్లు అడిగారని గుర్తుచేసుకున్నారు. వెంటనే అధికారులను

వివరాలు 2లో..

# దేశంలోనే నెంబర్ 1 రాష్ట్రంగా ఏపీ అభివృద్ధికి రూట్ మ్యాప్

- చంద్రబాబు నేతృత్వంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా అడుగులు
- దేశంలో ఐదో అతిపెద్ద ఆర్థిక నగరంగా విశాఖపట్నాన్ని తీర్చిదిద్దుతామన్న లోకేశ్
- 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంలో పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలని పిలుపు
- విశాఖలో డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్, అంతర్జాతీయ స్థాయి డేటా సెంటర్







**పెన్ పవర్ డెస్క్:**2047 నాటికి దేశంలో నెం.1 రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చేయడానికి రూట్ మ్యాప్ సిద్ధం చేశామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) ఆంధ్రప్రదేశ్ శాఖ ఆధ్వర్యంలో విశాఖ నోవాటెల్ హోటల్‌లో నిర్వహించిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సమ్మిట్‌కు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్రంలో కొత్త పరిశ్రమల స్థాపనకు గల అవకాశాలు, ఆర్థిక వనరులు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై నిర్వహించిన సదస్సుకు జాతీయస్థాయి ప్రముఖ పారిశ్రామిక సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ... రాష్టంలో కొత్తగా ఏర్పాటైన కూటమి ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి గత ప్రభుత్వ చర్యల కారణంగా అయిదేళ్లుగా స్పీడ్ బ్రేకర్లు పడ్డాయని, అన్నివిధాలా నిర్లక్ష్యానికి గురైన రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టడానికి అన్ని చర్యలూ తీసుకుంటున్నట్లు చెప్పారు. చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా వేగవంతంగా ముందుకు సాగుతోందన్నారు.

**అభివృద్ధి వికేంద్రీకరణపై ప్రత్యేక దృష్టి**

చంద్రబాబు నేతృత్వంలో అభివృద్ధి వికేంద్రీకరణపై ప్రధానంగా దృష్టి సారించామన్నారు. అందులో భాగంగా ప్రతి జిల్లాలో ఒక రంగంపై దృష్టి సారించి ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయడానికి చర్యలు చేపడుతున్నామన్నారు. కర్నూలు జిల్లాలో రెన్యువబుల్ ఎనర్జీ అభివృద్ధిపై దృష్టి సారిస్తామని, రాబోయే ఐదేళ్లలో 72 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇందులో భాగంగా హైడ్రో, విండ్, సోలార్ విద్యుదుత్పత్తి ప్రాజెక్టులు పెద్ద ఎత్తున అక్కడకు వస్తాయని ఆకాంక్షించారు.

అనంతపురం జిల్లాలో ఆటోమొబైల్ మ్యానుఫ్యాక్చరింగ్, చిత్తూరు, కడప జిల్లాల్లో ఎలక్ట్రానిక్స్ ఇండస్ట్రీస్, ప్రకాశం జిల్లాలో బయోఫ్యూయల్, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో క్యాపిటల్ రీజియన్, గోదావరి జిల్లాల్లో ఆక్వా ఉత్పత్తుల పరిశ్రమలను అభివృద్ధి చేస్తామన్నారు. రోడ్లు, మౌలిక సదుపాయాలు గత అయిదేళ్లుగా నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. గోదావరి జిల్లాల్లో గ్రీన్ ఎనర్జీ రంగాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. దేశంలోనే అతిపెద్ద పెట్రో కెమికల్ కారిడార్ అక్కడ రాబోతుందన్నారు.

**విశాఖపట్నంలో అంతర్జాతీయ స్థాయి డేటా సెంటర్**

విశాఖపట్నాన్ని ప్రపంచంలోనే నెం. 1 ఐటీ హబ్‌గా తయారు చేయాలన్నది తమ లక్ష్యమన్నారు. ఇందులో భాగంగా అంతర్జాతీయ స్థాయి డేటా సెంటర్ అభివృద్ధి చేయబోతున్నామన్నారు.

ఉత్తరాంధ్రను ఫార్మా

వివరాలు 2లో..

### అత్యాచారం కేసు.. ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలానికి

## హైకోర్టులో ఊరట




- తనపై అత్యాచారం చేశారంటూ ఆదిమూలంపై మహిళ ఫిర్యాదు
- కేసు కొట్టేయాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించిన ఆదిమూలం
- ఎఫ్ఐఆర్ లో పేర్కొన్న అంశాలు అవాస్తవమన్న బాధితురాలు
- ఆదిమూలంపై కేసును కొట్టేసిన హైకోర్టు

వివరాలు 2లో..

## హైడ్రాకు అదనపు సిబ్బందిని కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ



- చెరువుల పరిరక్షణే లక్ష్యంగా హైడ్రాను ఏర్పాటు చేసిన ప్రభుత్వం
- హైడ్రాకు 169 మంది అదనపు సిబ్బందిని కేటాయిస్తూ ఉత్తర్వులు
- నలుగురు అదనపు కమిషనర్లు సహా అదనపు సిబ్బంది కేటాయింపు

వివరాలు 2లో..



## కొందరు తొందరపడుతున్నారు... అది మంచి పద్ధతి కాదు

### 99 నామినేటెడ్ పోస్టులు కేటాయించిన కూటమి ప్రభుత్వం

### 20 కార్పొరేషన్లకు చైర్మన్ల నియామకం

### కొత్తగా నియమితులైన చైర్మన్లతో నేడు చంద్రబాబు సమావేశం

### ఎలా నడుచుకోవాలో దిశానిర్దేశం

### పార్టీ కోసం కష్టపడినవారికే పదవుల్లో తొలి ప్రాధాన్యం ఇచ్చామని వెల్లడి

**పెన్ పవర్ డెస్క్:** ఏపీలో కూటమి ప్రభుత్వం నిన్న 99 మందికి నామినేటెడ్ పదవులు కేటాయించిన సంగతి తెలిసిందే. 20 కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించింది. కాగా, కార్పొరేషన్ చైర్మన్లుగా నియమితులైన వారితో సీఎం చంద్రబాబు రాష్ట్ర సచివాలయంలో నేడు సమీక్ష సమావేశం నిర్వహించారు. నామినేటెడ్ పదవులు పొందిన నేతలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... ముందుగా చెప్పినట్లు మూడు పార్టీల వారికి పదవులు ఇచ్చామని వెల్లడించారు. మొన్నటి ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికలో ప్రత్యేకమైన

వివరాలు 2లో..

# ఇదేమి ఆనందం పవన్..!

### ప్రకాష్ రాజ్ మరో ఇంట్రెస్టింగ్ ట్వీట్

- పవన్ కల్యాణ్ కు మరోసారి కౌంటర్ ఇచ్చిన ప్రకాశ్ రాజ్
- సినీ పరిశ్రమలో రచ్చకు దారి తీసిన లడ్డూ అంశం
- పవన్ కు క్షమాపణ చెప్పిన హీరో కార్తీ
- చేయని తప్పుకు సారీ చెప్పించుకోవడంలో ఆనందమేంటోనన్న ప్రకాశ్ రాజ్



**పెన్ పవర్ డెస్క్:** ఆంధ్రప్రదేశ్‌తో పాటు దేశ మొత్తం హాట్ టాపిక్‌గా మారిన తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రముఖ నటుడు ప్రకాష్ రాజ్ మధ్య మాటల యుద్ధం నడుస్తోన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పవన్ కల్యాణ్‌ను ఉద్దేశించి పరోక్షంగా నటుడు ప్రకాష్ రాజ్ తాజాగా మరో ట్వీట్ చేశారు. "చేయని తప్పుకి సారీ చెప్పించుకోవడంలో ఆనందమేంటో..!"

వివరాలు 2లో..

### వైసీపీకి మరో షాక్.. మాజీ ఎమ్మెల్యే

# రెహ్మాన్ రాజీనామా

- ఉత్తరాంధ్రలో వైసీపీకి భారీ షాక్
- రాజీనామా లేఖను జగన్ కు పంపించిన రెహ్మాన్
- పాలనలో వైసీపీ పూర్తిగా విఫలమయిందన్న మాజీ ఎమ్మెల్యే



**పెన్ పవర్ డెస్క్:** వైసీపీకి వరుస షాక్ లు తగులుతున్నాయి. పార్టీ నేతలు వరసగా పార్టీని వీడుతున్నారు. ముగ్గురు రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్ రావు, ఆర్ కృష్ణయ్య పార్టీకి, రాజ్యసభ సభ్యత్వాలకు రాజీనామా చేయడం ఆ పార్టీకి పెద్ద దెబ్బగానే చెప్పుకోవచ్చు. వీరితో పాటు ఇప్పటికే పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పార్టీని వీడారు. తాజాగా వైసీపీకి మరో షాక్ తగిలింది. మాజీ ఎమ్మెల్యే,

వివరాలు 2లో..



# కక్కమ్మా.. నిజం కక్కు

### జానీని కస్టడీలోకి తీసుకున్న పోలీసులు

- జానీ మాస్టర్‌ను పోలీస్ కస్టడీకి అనుమతించిన కోర్టు
- జానీ మాస్టర్‌పై థర్డ్ డిగ్రీ ప్రయోగించవద్దన్న కోర్టు
- అవసరమైతే న్యాయవాదుల సమక్షంలో విచారించాలని సూచన
- ఈ నెల 28 వరకు జానీ మాస్టర్‌ను విచారించనున్న పోలీసులు

**పెన్ పవర్ డెస్క్:** లైంగిక వేధింపుల కేసులో అరెస్ట్ అయిన ప్రముఖ కొరియోగ్రాఫర్, జనసేన నేత జానీని నార్సింగ్ పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్‌లో భాగంగా ప్రస్తుతం చంచల్ గూడ జైల్లో ఉన్న జానీని కోర్టు అనుమతితో పోలీసులు (సెప్టెంబర్ 25) సాయంత్రం అదుపులోకి తీసుకున్నారు. 2024 సెప్టెంబర్ 25 నుండి సెప్టెంబర్ 28వ తేదీ

వివరాలు 2లో..

# వ్యూహాత్మక తప్పిదాలతో వైసీపీ



**స్టాఫ్ రిపోర్టర్ పెన్‌పవర్ విజయవాడ, సెప్టెంబర్ 25:** రాజకీయాల్లో ఎప్పుడూ తప్పించుకునేందుకు ఓ దారిని పార్టీలు సిద్ధంగా ఉంచుకుంటాయి. అడ్డంగా దొరికిపోవాలని ఎవరూ అనుకోరు. అందుకే ఏదైనా సమస్య వస్తే తమ మాటాల్ని వక్రీకరించారనో తప్పుగా అర్థం చేసుకున్నారనో చెప్పి సర్దుకుంటారు. కానీ ప్రస్తుతం ఏపీ రాజకీయాల్లో కలకలం రేపుతున్న లడ్డూ నెయ్యి కల్తీ అంశంలో వైఎస్ఆర్‌సీపీ అధినేత జగన్ మొత్తం వ్యవహారాన్ని తన పార్టీకి అంటించుకునే విషయంలో అత్యుత్సాహం ప్రదర్శించారు. తెలుగుదేశం పార్టీ, జనసేన జరిగిన తప్పును వైసీపీ, జగన్ తప్పు అని

వివరాలు 2లో..

# సౌత్ ఇండియాలో పవన్ పాపులర్....



### హిందూ బ్రాండ్ సంతరించుకున్న జనసేనాని

**స్టేట్ పొలిటికల్ బ్యూరో పెన్‌పవర్ విజయవాడ, సెప్టెంబర్ 25:** ఏపీ ఉపముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. తిరుమల తిరుపతి లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడారని ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది భక్తులకు అవమానం అంటూ తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. వెంకటేశ్వర స్వామికి ఘోర అపచారం జరిగిందంటూ ఆయన ఏకంగా ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారు. తిరుమల తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో రెండో అతిపెద్ద పుణ్యక్షేత్రమైన విజయవాడ దుర్గ గుడిలో శుద్ధి కార్యక్రమాన్ని సైతం స్వయంగా చేపట్టారు. తిరుమల కల్తీ లడ్డు ఎవరు తేలికగా మాట్లాడినా అస్సలు సహించడం లేదు పవన్.

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# మణిపూర్ మంటలు చల్లారేది ఎప్పుడు

ఈశాన్య ప్రాంతంలో వివిధ జాతుల గ్రూపుల మధ్య, అస్తిత్వ సంక్షోభం జాతుల మధ్య సంఘర్షణలు పెక్కింటికి దారి తీసింది. ఈశాన్య భారతంలో సంఘర్షణ పరిస్థితిని అర్థం చేసుకోవడం సంక్లిష్టమైన అంశం. ఆ ప్రాంత సాంఘిక, సాంస్కృతిక, చారిత్రక, జాతుల రూపురేఖల గురించి లోతైన అవగాహన కలిగి ఉండడం అవసరం. నాలుగు దేశాల అంతర్జాతీయ సరిహద్దులతో ఈశాన్య భారతం కీలకమైన, వ్యూహాత్మకంగా ముఖ్యమైన ప్రాంతం. ఈశాన్య ప్రాంతంలోని రాష్ట్రాలు అన్నీ సాంస్కృతికంగా, భాషపరంగా, మతపరంగా భిన్నస్వభావం కలవి. భాష సంబంధిత అంతరంపరంగా విభిన్నతలు, మంగ్లాయిడ్, ఆస్ట్రలాయిడ్ జాతి మూలాలు, మతపరమైన బహుత్వం ఆ ప్రాంతాన్ని విలక్షణమైనదిగా చేశాయి. ఈశాన్య భారతంలో అసమ్మతికి ప్రధాన కారణాలు భాష సంబంధిత సాంస్కృతిక లొంగుబాటు భయం, ఆర్థికపరమైన అలక్షం, రాజకీయ శక్తుల వైఫల్యాలు. ఈశాన్యంలో అస్తిత్వ రాజకీయాలకు ప్రధాన కారణం జాతి ప్రజల విలక్షణ మనస్తత్వం. ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక భావన కోల్పోతామేమోనన్న ఉద్దేశంతో ప్రత్యేక హక్కులు పొందాలనే మనస్తతం వారిది. తమ అస్తిత్వాన్ని చాటిచెప్పడానికి ఈశాన్యంలో పలు జాతి ఉద్యమాలు చోటుచేసుకున్నాయి. జాతుల మధ్య అశాంతి దేశానికి నేరుగా ఒక సవాల్. అందువల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ జాతుల, సాంస్కృతిక, మతపర, భాషాపర వర్గాల సర్వతోముఖాభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలి. వివిధ ప్రభుత్వాలు ఈశాన్యంలో తిరుగుబాటు సమస్య పరిష్కారానికి విభిన్న విధానం అనుసరిస్తూ వచ్చాయి. మరొక గ్రూపును తుడిచిపెట్టేందుకు ఒక గ్రూపును ప్రోత్సహించడం, ప్రధాన స్రవంతిలోకి తిరిగి వచ్చేందుకు ప్యాకేజీలు అందజేయడం, ఒప్పందం కుదుర్చుకునేందుకు సంభాషణ కర్తలను నియోగించడం, తిరుగుబాటు నిరోధక సైనిక కార్యకలాపాలు మొదలైనవి ప్రభుత్వం తిరుగుబాటు సమస్య పరిష్కారానికి అనుసరించిన వ్యూహాలు. అయితే. ప్రభుత్వం అనుసరించిన ఆ విధానాలు ఫలితాలను ఇచ్చాయి. జయప్రదంగా ఒప్పందం కుదుర్చుకున్న తరువాత అనేక తిరుగుబాటు సంస్థలు లొంగిపోయాయి. ఆ ఒప్పందం కొత్త రాష్ట్రం, రాజ్యాంగం ఐదవ లేక ఆరవ షెడ్యూల్ కింద రాష్ట్రం పరిధిలోనే స్వతంత్ర ప్రతిపత్తిగల ప్రాంతం ఏర్పాటుకు దారితీసింది. అయితే, ఈశాన్య ప్రాంతంలో తిరుగుబాటు ధోరణి విష వలయం నెమ్మదించడం లేదు. పూర్వపు గ్రూపులు ప్రధాన స్రవంతిలో కలసిపోయిన మరుక్షణం కొత్తగా తీవ్రవాద వర్గాలు ఆవిర్భవిస్తున్నాయి. బంగ్లాదేశ్ నుంచి రాష్ట్రంలోకి విదేశీ జాతీయుల చొరబాటుకు వ్యతిరేకంగా 1979లో మొదలై ఆరు సంవత్సరాలు సాగిన అస్సాం ఉద్యమం ఈశాన్య భారత చరిత్రలో సుదీర్ఘ సాంఘిక అశాంతుల్లో ఒకటిగా నిలిచింది. చారిత్రక అస్సాం ఒప్పందంపై సంతకాలు జరగడంతో ఆ ఉద్యమం 1985లో అంతమైంది. ఆ ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థులు, యువ నాయకులు పూర్వపు అసోం గణపరిషత్ (ఏజీపీ) పేరిట ప్రాంతీయ పార్టీని ఏర్పాటు చేసిన తదుపరి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చారు. అస్సాం ప్రజల కోసం స్వతంత్ర సార్వభౌమ దేశం ఏర్పాటు డిమాండ్‌తో 'అస్సాం సమైక్య విమోచన కూటమి (ఉల్ఫా)' పేరిట అస్సాంలో బలమైన తిరుగుబాటు గ్రూప్ ఆవిర్భావానికి అస్సాం ఉద్యమం వీలు కల్పించింది. అగ్రశ్రేణి నాయకులు అనేక మంది తమ అనుచరులతో కలిసి ప్రభుత్వానికి లొంగిపోయి ప్రధాన స్రవంతిలో కలిశారు. కానీ, ఒకింత బలహీనపడిన ప్రధాన గ్రూప్ మాత్రం తమ కమాండర్ ఇన్ చీఫ్ పరేష్ బారువా అలియాస్ పరేష్ అసమ్ నాయకత్వంలో ఇప్పటికీ క్రియాశీలకంగా ఉన్నది. 16 మాసాలుగా హింసాత్మక జాతి ఘర్షణలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న మణిపూర్ ఇండియన్ యూనియన్‌లో చేరినప్పటి నుంచి పలు జాతుల ఘర్షణలు చూసింది. మణిపూర్‌లో వివిధ భౌగోళిక ప్రాంతాల్లో జనాభా పంపిణీ విలక్షణమైనది. ప్రధానమైన హిందువుల వర్గం మైతైలు మణిపూర్ జనాభాలో 53 శాతం ఉంటారు. కానీ వారికి రాష్ట్రంలోని లోయలో 10 శాతం మాత్రమే భూమి ఉన్నది. మరొక వైపు కుకీలు, నాగాలు చాలా వరకు పర్వత ప్రాంతాల్లో 90 శాతం స్థలాన్ని ఆక్రమించుకుని ఉన్నారు. వారిలో చాలా మంది క్రైస్తవులు. రాష్ట్ర జనాభాలో వారు 40 శాతం ఉంటారు. తాము అధిక సంఖ్యాకులు అయినందున మైతైలకే శాసనసభలో అధిక శాతం ప్రాతినిధ్యం ఉన్నది. అది మైతై ఆధిపత్య తత్వాన్ని ప్రోత్సహిస్తోంది. మెజారిటీ సమాజం చేతుల్లో అధికారం కేంద్రీకృతం కావడం, ప్రాంతీయ, పాలకవర్గ సమగ్రతకు ముప్పు భావన. జాతుల గ్రూపుల వేర్వేరు మతపర అస్తిత్వ సమ్మకం లోటును సృష్టించింది. మైతై ఆధిపత్యవాద తత్వం మణిపూర్‌లో రాజకీయాలను, సామాజిక సంబంధాలను ప్రభావితం చేసింది. మైతై ముఖ్యమంత్రులు గడచిన 34 సంవత్సరాలుగా రాష్ట్రాన్ని పాలిస్తున్నారు. కుకీలు, నాగాల్లో పెరుగుతున్న అసమ్మతికి అది ఒక కారణంగా ఉన్నది. రాష్ట్ర బడ్జెట్, అభివృద్ధి పథకాల్లో అత్యధిక భాగం మైతై ఆధిక్యం గల ఇంఫాల్ లోయపైనే కేంద్రీకృతం అవుతున్నాయని కుకీలు, నాగాలు మైనారిటీలు ఆరోపిస్తారు. అధికారం, అభివృద్ధి పంపిణీలో అసమతుల్యం, జీవన ప్రదేశాల కోసం పోటీ మణిపూర్‌లో వివాదానికి ప్రధాన కారణం. గతంలో నాగాలు, కుకీ జోల మధ్య, నాగాలు, మైతైల మధ్య హింసాత్మక ఘర్షణల సందర్భాలు ఉన్నాయి. మైతైలు, పంగల్ (ముస్లిం) మైతైల మధ్య అంతర్గత వర్గ దౌర్జన్య సంఘటనలు కూడా 1993లో జరిగాయి. వాటిలో సుమారు 100 మంది మృతి చెందగా, అనేక మంది నిర్వాసితులయ్యారు. 1997 -98లో కుకీ పైటే లేదా కుకీ జోమి వివాదం వంటి అంతర్వర్గ ఘర్షణ కూడా జరిగింది. దానిలో 352 మంది మరణించారు. 13 వేల మందికి పైగా నిర్వాసితులయ్యారు. ఈశాన్యంలోని తిరుగుబాటు గ్రూపులు అన్నిటికీ విదేశీ శక్తుల ప్రాపకం ఉన్నది. తుపాకులు, మాదకద్రవ్యాల సరఫరా, ఆశ్రయం, విదేశీ భూభాగంలో శిక్షణ వంటివి ఆ శక్తులు సమకూరుస్తున్నాయి. తీవ్రవాద సంస్థలు ఒకటి లేదా అంతకు మించిన దేశాల నుంచి, ముఖ్యంగా మయన్మార్, బంగ్లాదేశ్, భూటాన్, చైనా నుంచి కార్యకలాపాలు సాగిస్తుంటాయి. నల్లమందు సేద్యం, లక్షిత జాతివర్గంపై దాడికి డ్రోన్ వినియోగం, మయన్మార్ నుంచి కుకీ జో ప్రజలు పెద్ద ఎత్తున వలసదారుల వ్యాపనం తీవ్ర వివాదంలో పైపై మెరుగు అంశమే. మణిపూర్ ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ ఆధిపత్యవాద పాత్ర, తీవ్రవాదుల గ్రూప్‌ల దాదాపుగా రాష్ట్రాన్ని పాలించేందుకు అనుమతించడం, మతపరంగా, జాతులవారీగా ప్రాబల్య వర్గాలను పోలీస్ స్టేషన్ల నుంచి ఆయుధాలను కైవసం చేసుకోనివ్వడం రాజధర్మం, మానవ హక్కుల ఉల్లంఘనే. కేంద్ర ప్రభుత్వ నిష్క్రియాపరత్వం, మణిపూర్‌పై ప్రధాని దీర్ఘకాలిక మౌనముద్ర, బీజేపీ ప్రభుత్వాల మతతత్వం, పాలనలో అసమర్థతను ప్రదర్శించాయి. రాష్ట్రంలో చిరకాల శాంతి కోసం రెండు ప్రత్యర్థి వర్గాలను చర్చల వేదికను తీసుకురావడం, ఉభయ పక్షాల సాంఘిక సంస్థలకు పాత్ర కల్పించడం ఏకైక పరిష్కార మార్గం. అయితే, ఢిల్లీ గాని, ఇంఫాల్ గాని ఈ మార్గాన్ని ఎన్నడూ ఎంచుకోలేదు. మతతత్వ, కులతత్వ, సంకుచిత రాజకీయ దృక్పథాలతో సమ్మిళితమైన విభజన భావన ఈ సంఘర్షణ పరిస్థితిని మరింత సంక్లిష్టం చేసింది. సంపూర్ణమైన, సమతావాద, మానవతావాద దృక్పథం, సామాజిక చర్చ మాత్రమే ఈ ప్రాంతంలో సుస్థిర శాంతిని, ప్రగతిని సాధించగలవు.

# కొందరు తొందరపడుతున్నారు... అది మంచి పద్ధతి కాదు

- మొదటి పేజీ తరువాయి

విధానాన్ని పాటించామని, మంచి ఫలితాలు వచ్చాయని చెప్పారు. నేడు నామినేటెడ్ పదవుల విషయంలో మంచి కసరత్తు చేసి పదవులు ప్రకటించామని స్పష్టం చేశారు. "ఫేజ్ 1లో ముందుగా కొందరికి పదవులు ఇవ్వగలిగాం. ఇంకా నామినేటెడ్ పోస్టులు ఉన్నాయి... లిస్టులు ఉంటాయి. కొందరు నాయకులు తొందర పడుతున్నారు... ఇది మంచి పద్ధతి కాదు. మన పార్టీలో క్రమశిక్షణకు ప్రాధాన్యం ఇస్తామని గుర్తుపెట్టుకోవాలి. పార్టీ టిక్కెట్ ఇవ్వలేకపోయిన వారికి మొదటి లిస్టులో కొంత వరకు అవకాశం ఇచ్చాం. కష్టపడిన వారికి మొదటి లిస్టులో ముందుగా అవకాశాలు ఇచ్చాం... మీకు అవకాశాలు వచ్చాయి అంటే... మిగిలిన వారు పనిచేయలేదు అని కాదు, అర్హత లేదు అని కాదు. పార్టీ కోసం జైలుకు వెళ్లిన వాళ్లు, ఆస్తులు కోల్పోయిన వాళ్లు, కేసులు ఎదుర్కొన్న వారు ఉన్నారు. పార్టీకి ఎవరు ఎలా పనిచేశారో నా దగ్గర పూర్తి సమాచారం ఉంది. పార్టీ కోసం నిరంతరం పనిచేసిన వాళ్లు ఉన్నారు... ప్రతి ఒక్కరికి న్యాయం చెయ్యాలి అనే విషయంలో స్పష్టంగా ఉన్నాం. కష్టపడిన ఏ ఒక్కరినీ విస్మరించం. నామినేటెడ్ పదవుల్లో సామాజిక న్యాయం పాటించాం. జనాభా దామాషా లెక్కన బీసీలకు నామినేటెడ్ పదవుల్లో ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చాం" అని చంద్రబాబు వివరించారు. ఇక, నూతనంగా నామినేటెడ్ పదవులు పొందిన వారు ఎలా నడుచుకోవాలన్నదానిపైనా చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వంలో పదవి అనేది ఒక బాధ్యతని, మనలో ఎక్కడా అహంకారం కనిపించకూడదని స్పష్టం చేశారు. ఏ పదవిలో ఉన్నా మనం ప్రజా సేవకులం అన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని సూచించారు. "ప్రజల కంటే మనం ప్రత్యేకం అని భావించకూడదు.... మన నడవడిక, తీరు ప్రజలు గమనిస్తారు. మన ప్రతి కదలికా, మాటా, పని గౌరవంగా, హూందాగా ఉండాలి. మీ విభాగాలపై ముందుగా బాగా స్టడీ చేయండి. ఏ కార్యక్రమాలు చేపట్టవచ్చు అనే విషయాలపై లోతుగా కసరత్తు చేయండి. పెట్టుబడులు రాబడట్టడంలో పరిశ్రమల ఏర్పాటు చేయడంలో ఏపీఐఐసీ పాత్ర కీలకం. మౌలిక సదుపాయాల కల్పనతో పెద్ద పెద్ద కంపెనీలను తీసుకురావచ్చు. మనం పరిశ్రమల కోసం భూములు సేకరిస్తే... గత ప్రభుత్వం ఇళ్ల స్థలాలకు వాటిని కేటాయించి లక్ష్యం నెరవేరకుండా చేసింది. పరిశ్రమలు వస్తే ఉపాధి, ఉద్యోగాలు వస్తాయి... కానీ జగన్ ఇళ్ల స్థలాల పేరుతో వాటిని ఇచ్చాడు. ఆర్టీసీని నిలబెట్టాలి... ఎలక్ట్రిక్ బస్సులు తేవాలి... కార్గో పెంచాలి. నేతలకే కాదు... ట్రాక్ రికార్డుల ఆధారంగా చిన్న స్థాయి నేతలకు కూడా కార్పొరేషన్ లలో అవకాశాలు ఇచ్చాం. బాగా పనిచేయండి... ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురండి. కష్టపడి పనిచేస్తే మరిన్ని మంచి అవకాశాలు వస్తాయి... మనకు వచ్చిన విజయాన్ని మరింత పెంచేలా ప్రతి ఒక్కరు పనిచెయ్యాలి.

సింపుల్ గవర్నమెంట్... ఎఫెక్టివ్ గవర్నెన్స్ అని నేను, పవన్ కళ్యాణ్ గారు చెప్పాం. అందరూ అదే పాటించాలి. 15 రోజుల్లో వరద సాయం అందించాం... మళ్లీ బాధితులను నిలబెట్టే ప్రయత్నం చేశాం. ఇదీ మన విధానం... దీనికి అనుగుణంగా మీరు పనిచేయాలి. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలతో కలిసి, సమన్వయంతో మీరంతా పనిచేయాలని కోరుతున్నా. మీ వల్ల కూటమి ప్రభుత్వానికి పొలిటికల్ గెయిన్ ఉండాలి" అంటూ చంద్రబాబు అందరికీ ఆల్ ది బెస్ట్ చెప్పారు.

# దేశంలోనే నెంబర్ 1 రాష్ట్రంగా ఏపీ అభివృద్ధికి రూట్ మ్యాప్

- మొదటి పేజీ తరువాయి

హబ్‌గా తీర్చిదిద్దుతామని, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభయ్యాక విశాఖపట్నంతో పాటు ఉత్తరాంధ్ర జిల్లాలు విప్లవాత్మకమైన అభివృద్ధి సాధిస్తాయన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ఎయిర్ కనెక్టివిటీ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. అయితే కేవలం పోర్టులు, ఎయిర్ పోర్టులు ఉంటే మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందినట్లు కాదని, ఆయా రంగాల్లో సాధించిన అభివృద్ధి ద్వారా వచ్చిన సంపద సమాజంలో అన్నివర్గాలకు పంపిణీ చేయడమే అసలైన అభివృద్ధి అన్నారు. దేశంలో రెండో అతిపెద్ద ఎయిర్ పోర్టుగా నేడు హైదరాబాద్ ఎయిర్ పోర్టు అభివృద్ధి చెందిందని, దీనిద్వారా సృష్టించిన సంపదతో తెలంగాణ వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. జీఎంఆర్ ఆధ్వర్యంలో భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణం ద్వారా విశాఖపట్నంలో దేశంలోనే మెరుగైన మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేస్తామని వెల్లడించారు.

**ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మహా విశాఖ**

విశాఖపట్నంను ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తయారు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆర్థిక రాజధానిగా విశాఖపట్నాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. త్వరలో విశాఖలో డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ రాబోతుందన్నారు. విశాఖ-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ పనులను వేగవంతం చేస్తామన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అన్నది గతం మాట... ఇప్పుడు చంద్రబాబు నేతృత్వంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా ముందుకు సాగుతున్నామన్నారు. ఇండస్ట్రీ ఫ్రెండ్లీ విధానాలతో త్వరలో కొత్త పారిశ్రామిక పాలసీ, ఐటీ, ఎలక్ట్రానిక్స్ పాలసీలు ప్రకటిస్తామని తెలిపారు. రాష్ట్రంలో యువ ఐఏఎస్ అధికారి సారథ్యంలో ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు (ఈడీబీ)ను పునరుద్ధరించినట్లు వెల్లడించారు. దీని ద్వారా సింగిల్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ ద్వారా పరిశ్రమలకు అవసరమైన అనుమతులు ఇస్తామన్నారు. ముఖ్యమంత్రి నేతృత్వంలో ఈడీబీ క్రియాశీలకంగా పని చేయబోతుందని, ప్రస్తుతం దేశంలో తొమ్మిదో అతిపెద్ద ఎకనమిక్ సిటీగా ఉన్న విశాఖను రాబోయే అయిదేళ్లలో ఐదో అతిపెద్ద ఆర్థిక నగరంగా తీర్చిదిద్దుతామన్నారు. రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనకు జీఎంఆర్ చేస్తున్న కృషిని లోకేశ్ అభినందించారు. రాష్ట్రంలో రాబోయే అయిదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యసాధనలో పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలన్నారు. వికసిత్ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు.

**రూ.17 వేల కోట్లతో పోర్టుల అభివృద్ధి: మంత్రి జనార్దన్ రెడ్డి**

రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వాన వేగవంతంగా మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. ఇందులో భాగంగా రూ.17 వేల కోట్ల వ్యయంతో పీపీపీ విధానంలో రామాయపట్నం, మచిలీపట్నం, భావనపాడు, కాకినాడ గేట్ వే పోర్టులు శరవేగంగా నిర్మితమవుతున్నాయన్నారు. రాష్ట్రంలో నేషనల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్ పైప్‌లైన్‌లో ఉందన్నారు. మౌలిక సదుపాయాల వృద్ధిలో భాగంగా ఎయిర్ కనెక్టివిటీ పెంచుతున్నామన్నారు. భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నిర్మాణం శరవేగంగా సాగుతోందని తెలిపారు. గ్లోబల్ మార్కెట్‌కు దీటుగా విశాఖపట్నంలో వరల్డ్ క్లాస్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి చేస్తామన్నారు. పీపీపీ మోడ్‌లో క్రిటికల్ ఇన్‌ఫ్రా, హౌసింగ్ ప్రాజెక్టులు చేపడతామన్నారు. చంద్రబాబు మార్గనిర్దేశకత్వంలో ఇన్‌ఫ్రా అభివృద్ధిలో భాగంగా విశాఖ-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్, హైదరాబాద్-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్, చెన్నై-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయన్నారు. కొత్తగా గ్రీన్ ఫీల్డ్ పోర్టులు రాబోతున్నాయన్నారు.

**18 నెలల్లో భోగాపురం ఎయిర్ పోర్టు పూర్తి: ఎంపీ భరత్**

రాబోయే 18 నెలల్లో భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని విశాఖ ఎంపీ ముతుకుమిల్లి శ్రీభరత్ పేర్కొన్నారు. ఆర్థికాభివృద్ధిలో విశాఖపట్నం దేశంలో 10వ నగరంగా ఉండగా, ఎయిర్ కనెక్టివిటీ విషయంలో మాత్రం 27వ స్థానంలో ఉందన్నారు. ఈ గ్యాప్‌ను సరిదిద్దాల్సి ఉందని చెప్పారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యాక విశాఖపట్నం నుంచి ఇంటర్నేషనల్ ఎయిర్ కార్గో ప్రారంభమైందన్నారు. వ్యక్తిగత విద్యుత్ యూనిట్ ఏర్పాటు చేసుకునేలా త్వరలో రాష్ట్రంలో పీఎం సూర్య పథకం ప్రారంభం కాబోతుందన్నారు. దీని ద్వారా విప్లవాత్మక మార్పులు రావడంతో పాటు చౌకగా విద్యుత్ లభిస్తుందన్నారు. విశాఖ నగరంలో ఇప్పటికే ప్రారంభమైన ఇన్‌ఫ్రా ప్రాజెక్టులపై మంత్రి లోకేశ్ దృష్టిసారించి, వేగంగా పూర్తిచేసేందుకు సహకరించాలని కోరారు.

# కక్కమ్మా.. నిజం కక్కు

- మొదటి పేజీ తరువాయి

సాయంత్రం 4.30 వరకు (మొత్తం నాలుగు రోజులు) జానీ పోలీసుల కస్టడీలో ఉండనున్నారు. కాగా, అసిస్టెంట్ మహిళా కొరియోగ్రాఫర్ పై లైంగిక వేధింపుల కేసులో అరెస్ట్ అయిన జానీ నుండి కేసుకు సంబంధించి మరిన్నీ వివరాలు రాబట్టేందుకు 5 రోజులు కస్టడీకి ఇవ్వాలని నార్సింగ్ పోలీసులు రంగారెడ్డి జిల్లా కోర్టులో కస్టడీ పిటిషన్ దాఖలు చేశారు. పోలీసుల అభ్యర్థనకు ఒకే చెప్పిన న్యాయస్థానం.. 4 రోజుల పాటు జానీని కస్టడీకి ఇచ్చేందుకు అనుమతి ఇచ్చింది. ఈ క్రమంలో పోలీసులకు రంగారెడ్డి జిల్లా కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. కస్టడీలో భాగంగా జానీపై ఎట్టి పరిస్థితుల్లో థర్డ్ డిగ్రీ ప్రయోగించొద్దని.. నిందితుడి లాయర్ పర్యవేక్షణలోనే ప్రశ్నించాలని ఆదేశించింది. కస్టడీ ముగిసిన వెంటనే జానీకి వైద్య పరీక్షలు నిర్వహించి.. ఆ మెడికల్ రిపోర్ట్‌ను కోర్టులో సబ్మిట్ చేయాలని సూచించింది. జానీ తిరిగి సెప్టెంబర్ 28వ తేదీ సాయంత్రం 4.30 గంటలకు కోర్టులో హాజరు పర్చాలని పోలీసులను ఆదేశించింది. జానీని నాలుగు రోజుల కస్టడీకి అప్పగించడంతో ఈ కేసుకు సంబంధించి ఎలాంటి విషయాలు బయటపడుతాయోననే దానిపై ఆసక్తి నెలకొంది.

## ఇదేమి ఆనందం పవన్..!

- మొదటి పేజీ తరువాయి

జస్ట్ ఆస్కింగ్ అంటూ ప్రకాష్ రాజ్ ట్వీట్ చేశారు. పవన్ కల్యాణ్‌ను ఉద్దేశించే ప్రకాష్ రాజ్ ఈ ట్వీట్ చేశారంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

**అసలేం జరిగిందంటే..?**

తీవ్ర దుమారం రేపుతోన్న తిరుమల లడ్డూ కల్తీ ఇష్యూపై ఓ సినిమా ఆడియో ఫంక్షన్‌లో యాక్టర్ కార్తీ స్పందించారు. తిరుపతి లడ్డూ ఇష్యూ ఇప్పుడు చాలా సెన్సిటివ్ అని.. దానిపై ఇప్పుడు మనం మాట్లాడుకోవద్దని సరదాగా కామెంట్ చేశాడు. అయితే, కార్తీ వ్యాఖ్యలపై డిప్యూటీ పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల లడ్డూపై కామెడీగా మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. తిరుమల లడ్డూ గురించి ఫన్ కామెంట్స్ చేయడం సరికాదని.. లడ్డూ సెన్సిటివ్ ఇష్యూ అంటూ కార్తీ అనడం తప్పు.. అతను చేసిన కామెంట్స్ భక్తుల మనోభావాలను దెబ్బతీస్తాయని పవన్ అన్నారు. పవన్ కల్యాణ్ సీరియస్ కావడంతో వెంటనే రెస్పాండ్ అయిన కార్తీ.. తిరుమల లడ్డూ ప్రసాదంపై తాను తప్పుగా మాట్లాడలేదని.. అయినా నా మాటలు తప్పుగా అనిపిస్తే సారీ అంటూ పవన్ కల్యాణ్‌కు క్షమాపణలు చెప్పారు. తాజాగా ఈ ఇష్యూపైనే ప్రకాష్ రాజ్ ఇన్ డైరెక్ట్‌గా ట్వీట్ చేసినట్లు స్పష్టం అవుతోంది. లడ్డూ విషయంలో చేయని తప్పుకి కార్తీతో పవన్ కల్యాణ్ సారీ చెప్పించుకోవడం ఏంటని అర్థం వచ్చేలా ప్రకాష్ రాజ్ ఈ ట్వీట్ చేశారు. అయితే, తిరుమల లడ్డూ విషయంలో కార్తీ చేసిన వ్యాఖ్యల్లో తప్పే లేదని.. పవన్ కల్యాణ్ కాస్తా ఓవర్ రియాక్ట్ అయ్యి కార్తీతో సారీ చెప్పించుకున్నాడంటూ ప్రకాష్ రాజ్ అభిప్రాయంతో నెటిజన్లు ఏకీభవిస్తున్నారు.

## వైసీపీకి మరో షాక్.. మాజీ ఎమ్మెల్యే రెహ్మాన్ రాజీనామా

- మొదటి పేజీ తరువాయి

వుడా మాజీ ఛైర్మన్ ఎస్ఏ రెహ్మాన్ వైసీపీకి రాజీనామా చేశారు. రాజీనామా లేఖను పార్టీ అధినేత జగన్ కు పంపించారు. ఈ సందర్భంగా రెహ్మాన్ మీడియాతో మాట్లాడుతూ... ముస్లింల ప్రయోజనాల కోసం కూటమి ప్రభుత్వం ఎంతో చేస్తోందని చెప్పారు. పాలనలో వైసీపీ అన్ని విధాలుగా విఫలమయిందని విమర్శించారు. ఎంసెట్ పరీక్షలను కూడా సక్రమంగా నిర్వహించలేకపోయిందని అన్నారు. అందుకే ఎన్నికల్లో వైసీపీని ప్రజలు దూరం పెట్టారని, వైసీపీలో తాను ఇమడలేకపోతున్నానని పేర్కొన్నారు.

కాగా, వైసీపీ ప్రారంభం నుంచి పార్టీలో రెహ్మాన్ చురుకుగా వ్యవహరించారు. రెహ్మాన్ పార్టీని వీడటం ఉత్తరాంధ్రలో వైసీపీకి పెద్ద దెబ్బగానే చెప్పుకోవచ్చు. మరోవైపు రెహ్మాన్ టీడీపీలో చేరనున్నట్టు సమాచారం.

# పిల్లల కోసం నీళ్లు అడిగితే ఇవ్వలేని పరిస్థితి చూశా..

- మొదటి పేజీ తరువాయి

పంపించి లక్షలాది వాటర్ బాటిళ్లను సేకరించి పంచామని చెప్పారు. మొత్తంగా కోటికి పైగా వాటర్ బాటిళ్లను పంచామని చెప్పారు. విజయవాడ వాసులు ఎదుర్కొన్న విపత్తును తన జీవితంలో ఇంతవరకూ చూడలేదని చంద్రబాబు చెప్పారు. ఓవైపు ఒకేచోట కుండపోతగా కురుస్తున్న వర్షం (క్లౌడ్ బరస్ట్), మరోవైపు బుడమేరుకు కనీవినీ ఎరుగని వరద వచ్చిందని చెప్పారు. బుడమేరు గండ్లను పూర్చడానికి అధికార యంత్రాంగం పగలూరాత్రి కష్టపడిందన్నారు. రోజుల తరబడి వరదల్లోనే అధికారులు, మంత్రులతో పాటు తాను కూడా తిరిగానని చెప్పారు. బాధితులకు మనోధైర్యం ఇస్తూ ముందుకు సాగామన్నారు. రోజుల తరబడి తాను కలెక్టరేట్ లోనే ఉండి ఎప్పటికప్పుడు వరద సాయంపై పర్యవేక్షణ చేశానన్నారు. డ్రోన్లను, ఫైరింజన్లను, ప్రొక్లెయిన్లను ఉపయోగించి బాధితులను ఆదుకున్నామని చెప్పారు.

**దాతలకు పాదాభివందనాలు..**

సీఎం రిలీఫ్ ఫండ్ కు రికార్డు స్థాయిలో విరాళాలు వచ్చాయని ఏపీ సీఎం చంద్రబాబు చెప్పారు. తొలిసారిగా సీఎం రిలీఫ్ ఫండ్ కు 400 కోట్ల రూపాయలు విరాళం అందిందన్నారు. వరద బాధితుల పరిస్థితి చూసి స్పందించి విరాళం పంపిన దాతలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని అన్నారు. దాతలకు పాదాభివందనం చేస్తున్నానని చెప్పారు. మానవతా దృక్పథంతో స్పందించారని చెబుతూ... వీల్ చెయిర్ పై వచ్చి, అమెరికా నుంచి ఫోన్ చేసి ఇక్కడ ఉంటున్న వారిని స్వయంగా పంపించి చెక్కులు అందజేశారని తెలిపారు. స్కూలు పిల్లలు కూడా ఐదు, పది రూపాయలు, కిడ్డీ బ్యాంకులు పగలకొట్టి డబ్బులు తెచ్చిచ్చారని వివరించారు. వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు చెబుతున్నానని చంద్రబాబు పేర్కొన్నారు. సంఘటితంగా ముందుకు వస్తే విపత్తులను ఎదుర్కోవచ్చని చాటిచెప్పారని దాతలను కొనియాడారు.

## హైడ్రాకు అదనపు సిబ్బందిని కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

**పెన్ పవర్ డెస్క్:** హైడ్రాకు అదనపు సిబ్బందిని కేటాయిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చెరువులు, ప్రభుత్వ స్థలాల పరిరక్షణే లక్ష్యంగా హైడ్రాను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ క్రమంలో హైడ్రాకు 169 మందిని కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో నలుగురు అదనపు కమిషనర్లు, ఐదుగురు డీసీపీలు, 16 మంది ఎస్సైలు, 60 మంది పోలీస్ కానిస్టేబుళ్లు, 12 మంది స్టేషన్ ఫైర్ ఆఫీసర్లు, 10 మంది అసిస్టెంట్ ఇంజినీర్లు డిప్యుటేషన్‌పై హైడ్రా కోసం పని చేయనున్నారు. ఇదిలా ఉండగా, హైడ్రా మూసి నది ఆక్రమణల కూల్చివేతలపై దృష్టి సారించింది. మూసీ పరివాహక ప్రాంతంలో 1,350 మందికి నోటీసులు జారీ చేశారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఇళ్లకు మార్క్ చేసింది. మరోవైపు కలెక్టర్లు, అధికారులు మూసీ నిర్వాసితుల ప్రాంతాల్లో పర్యటించారు. మూసీ ఆక్రమణల వివరాల ఇప్పటికే రెవెన్యూ, హైడ్రా అధికారులు సేకరించారు. శని, ఆదివారాల్లో ఆక్రమణల కూల్చివేయనున్నారు. గోల్నాక, చాదర్‌ఘాట్, మూసారంబాగ్ ప్రాంతాల్లో మూసీని ఆనుకొని ఆక్రమణలను కూల్చివేసేందుకు హైడ్రా రంగం సిద్ధం చేసింది.

# వ్యూహాత్మక తప్పిదాలతో వైసీపీ

- మొదటి పేజీ తరువాయి

చెప్పడానికి ప్రయత్నించడం సహజం. అలాంటి సమయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించాల్సిన వైసీపీ, జగన్ పూర్తిగా దానికి బాధ్యత వహిస్తూ.. తెరపైకి వచ్చారు. తప్పేమీ జరగలేదని వాదిస్తూ పోతున్నారు. దీని వల్ల మంచి కంటే చెడు ఎక్కువ జరుగుతోంది. తప్పు జరిగిందని నమ్మేవాళ్లంతా.. వైసీపీ, జగన్ వల్లే అనుకునే పరిస్థితి వచ్చేసింది. కూటమి ఎమ్మెల్యేల సమావేశంలో చంద్రబాబు కల్తీ నెయ్యి గురించి ప్రస్తావించారు. ఖచ్చితంగా ఆ అంశం సంచలనం సృష్టిస్తుంది. వైసీపీ, జగన్‌పై ఉన్న అన్యమత ముద్ర కారణంగా ఇది మరింత సంచలనం అవుతుంది. అలాంటి సమయంలో ఏ పార్టీ అయినా ఆ విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించాలి. సవాళ్లు, ప్రతి సవాళ్లు కాకుండా.. నిరూపించాలని సవాల్ చేయాలి. అది కూడా.. ఈ వాదన అంతా.. టీటీడీలో బాధ్యులుగా ఉన్న వారినే ముందుగా పెట్టి నడిపించారు. వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి, ధర్మారెడ్డిలతో వివరణ ఇప్పిస్తే సరిపోయేది. కానీ నేరుగా జగన్ వచ్చి.. అసలు కల్తీ జరగలేదని చెప్పడం ద్వారా.. మొత్తం జరిగిన వ్యవహారం అంతా జగన్, వైసీపీ కనుసన్నల్లోనే జరిగిందన్న భావనకు జనం వచ్చేశారు. ఇప్పుడు కూడా అదే జరుగుతోంది. టీటీడీ స్వతంత్ర బోర్డు. అందులో సందేహమే లేదు. కానీ ప్రభుత్వ కనుసన్నల్లో నడుస్తుంది. కానీ సీఎం అయినా మరెవరు అయినా రోజువారీ వ్యవహారాలను చూడరు. నెయ్యి కొనుగోలు అంశంలో ఏం జరిగిందో టీటీడీలో పెద్దలకే తెలియాలి. అయితే ఏం జరిగినా బాధ్యులు..మాత్రం కాంట్రాక్టర్, టీటీడీలోని పెద్దలే . వారు వైసీపీ నేతలు అయినప్పటికీ.. బాధ్యత వారికే వ్యక్తిగంగా ఉంటుంది. కానీ ఈ వివాదాన్ని వైసీపీ మీదకు వచ్చేలా చేయడంలో వారి వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. లడ్డూ కల్తీ జరిగినట్లుగా తేలి ఉంటే అది ఖచ్చితంగా కాంట్రాక్టర్ తప్పిదమేనని.. అలాంటి వారికి అతి తక్కువ ధరకు కాంట్రాక్ట్ ఇచ్చిన పర్చేజింగ్ కమిటీదో.. లేకపోతే టీటీడీ పెద్దలదో అయి ఉంటుంది. ఇక్కడ పార్టీల ప్రస్తావన రాదు. కానీ వచ్చేలా చేయడానికి టీడీపీ, జనసేన చాలా సింపుల్ ట్రాప్ వేశారు. ఆ ట్రాప్ లో వైసీపీ, జగన్ పడిపోయారు. ఫలితంగా.. తిరుమలలో తప్పు జరిగిందని భావిస్తున్న ప్రతి ఒక్కరూ జగన్ వైపే చూస్తున్నారు. వైసీపీకి చాలా మంది రాజకీయల సలహాదారులు ఉన్నారు. అయితే వీరంతా లడ్డూ కల్తీ ఆరోపణల విషయంలో చంద్రబాబు చేసిన రాజకీయ వ్యాఖ్యల వ్యూహం ఏమిటో అర్థం చేసుకోలేకపోయారు.

# సౌత్ ఇండియాలో పవన్ పాపులర్....

- మొదటి పేజీ తరువాయి

మరి గతంలో బీజేపీపై లడ్డు కావాలా... నాయనా అని మాటలు ఆయన మర్చిపోవచ్చు... గూగుల్ తల్లి మర్చిపోదుగా.... తిరుపతి లడ్డుల కంటె బందరు లడ్డులే బెటర్ అన్న సందర్బం ఒకసారి గుర్తుకు తెచ్చుకో పీకే. తనకు ఎంతటి దగ్గరి వారైనా, ఎంత మంచి మిత్రులైనా సరే ధర్మం ఫస్ట్ అంటున్నారు. మరి మీరు గతంలో మాట్లాడిన మాటలు ఈ ససతాన ధర్మం అని ఇప్పుడు మాట్లాడుతుంటే... మీ సినిమా లో మీరు డ్యాన్స్ చేసి పాడిన పాట గుర్తొస్తుంది..నమ్మద్దు.. నమ్మద్దు అన్నో నాయకులను... అనే పాట. సెక్యూలర్ దేశమా... లేక ఇంకేమైనా మీ సొంత ఎజెండా ఉందా..? తనంటే ఎంతో అభిమానం చూపించే తమిళ హీరో కార్తీ, చిరకాల మిత్రుడు ప్రకాష్ రాజ్‌పై ఘాటు వ్యాఖ్యలే చేశారు. అంతేకాదు కేంద్రస్థాయిలో సనాతన ధర్మం బోర్డు ఏర్పాటు చేసి హైందవ ధర్మ పరిరక్షణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు జనసేనాని. ఇదంతా సనాతన ధర్మంపై పవన్‌కున్న అభిమానం ఆసక్తి అని ఆయన అభిమానులు, హిందూత్వ పెద్దలు అంటూ మద్దతు పలుకుతుంటే, జాతీయ స్థాయిలో ఎనలిస్టులు, రాజకీయవేత్తలు మాత్రం దక్షిణ భారత రాజకీయాల్లో హిందూత్వ ముఖచిత్రంగా పవన్ మారే అవకాశాలు ఉన్నట్టు అంచనా వేస్తున్నారు. మొదటి నుంచి దక్షిణ భారతంలో స్థానిక అంశాలు, అభివృద్ధి, ప్రాంతీయ పార్టీలు, కులపరమైన అజెండాలు, ఉద్యోగ అవకాశాల ప్రాతిపదికన మాత్రమే రాజకీయాలు కొనసాగుతూ వస్తున్నాయి. ధర్మం, మతం ఆధారంగా జరిగే పాలిటిక్స్ సౌత్ ఇండియాలో పెద్దగా కనపడవు. ఉన్న వాటిలో తెలంగాణలో మాత్రం ఇటీవల బిజెపి కొంత పురోగతి సాధించింది. అయినప్పటికీ అక్కడ కూడా అభివృద్ధి, ఉద్యోగ అవకాశాలకే తొలి ప్రాధాన్యత. ఏపీలో అయితే విభజన తర్వాత ప్రత్యేక ఉనికి కోసం పోరాడడం, రాజధాని నిర్మాణం, అభివృద్ధిలో తెలంగాణతో పోటీ పడడం ఇవే ప్రధానమైన అంశాలు. కులాల వారీగా విడిపోయిన జనాలు, పార్టీలు వాటి ఆధారంగానే రాజకీయాలు చేస్తున్నాయి. తమిళనాడులో ద్రవిడ ఉద్యమ ఆధారిత రాజకీయాలు ఇంకా బలంగానే ఉన్నాయి. జయలలిత అనంతరం అన్నాడీఎంకే స్థానంలో తాము బలపడదామనుకున్న బిజెపి వ్యూహాలు విజయవంతం కాలేదు. గత పార్లమెంట్ ఎన్నికల్లో అన్నామలై ప్రయోగం వర్కౌట్ కాలేదు. అసెంబ్లీ ఎన్నికల నాటికి బలపడదాం అనుకుంటే అక్కడి సినీ సూపర్ స్టార్ విజయ్ రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. దానితో అక్కడ స్థానిక అంశాలే రాజకీయాల్లో ముఖ్యమైన ఎజెండాగా మారిపోతున్నాయి. కేరళ మొదటి నుంచి మతపరమైన రాజకీయాలకు దూరమే. కొంతకాలం క్రితం దక్షణాదిన బిజెపి దాని మిత్రపక్షాలకు ఎంట్రీగా కర్ణాటక కనబడింది. కానీ అక్కడ కూడా డెవలప్మెంట్ మెయిన్ ఎజెండా కాగా లోకల్ బిజెపిలోని వర్గ పోరాటాలు పార్టీని అధికారానికి దూరం చేశాయి. వీటన్నిటి కన్నా లీడర్ బేస్డ్ పాలిటిక్స్‌కు అలవాటు పడిన సౌత్ ఇండియాలో హిందుత్వ రాజకీయాలకు ఒక పాపులర్ ఫేస్ కావాల్సిన అవసరం ఉందని బిజెపి దాని మిత్రపక్షాలు ఎప్పటి నుంచో భావిస్తున్నాయి. ప్రస్తుతం బిజెపికి అత్యంత ఆప్తుడైన పవన్ కల్యాణ్ ఆ లోటు పూరించే దిశగా కనిపిస్తున్నారనేది జాతీయస్థాయి రాజకీయాల్లో వినిపిస్తున్న మాట. తిరుమల అనేది కేవలం తెలుగు రాష్ట్రాలకు మాత్రమే పరిమితమైన పుణ్యక్షేత్రం కాదు. దేశవ్యాప్తంగా ఇంకా చెప్పాలంటే ప్రపంచంలోనే హిందువులకు అదొక ఎమోషన్. వెంకటేశ్వరునిగా స్వామివారు దక్షిణాదిన ఎంతటి ఫేమస్సో, బాలాజీగా నార్త్ ఇండియాలోనూ అంతే పాపులర్. అలాంటి స్వామివారి ప్రసాదమైన లడ్డూను జంతువుల కొవ్వుతో తయారైన నెయ్యిని వాడి తయారు చేశారు అనే వార్తలు భక్తులను బాధించాయి. దీనిపై స్టాండ్ తీసుకున్న పవన్ ప్రస్తుతం ఏం మాట్లాడినా దాని ప్రభావం చాలా దూరం వెళుతోంది. మామూలుగానే పవన్‌కి ఉండే రీచ్ చాలా ఎక్కువ. అలాంటిది ఇప్పుడు సనాతన ధర్మం స్టాండ్ తీసుకోవడంతో సామాన్య హిందువుల నుంచి కరడుగట్టిన హిందుత్వవాదుల వరకు పవన్ హాట్ టాపిక్ అయ్యారు. ఇది రానున్న రోజుల్లో రాజకీయంగా బిజెపి ఆశయాలకు, ఆశలకు ఏదో ఒక రకంగా ఉపయోగపడేదే అని విశ్లేషణలు వినవస్తున్నాయి.

## అత్యాచారం కేసు.. ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలానికి హైకోర్టులో ఊరట

**పెన్ పవర్ డెస్క్:** లైంగిక వేధింపుల ఆరోపణలను ఎదుర్కొన్న సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలానికి ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. ఆయనపై నమోదైన వేధింపుల కేసును కొట్టేసింది. కేసు వివరాల్లోకి వెళ్తే... ఆదిమూలం తనను బెదిరించి అత్యాచారం చేశారంటూ తిరుపతి జిల్లా కేవీబీ పురం మండలానికి చెందిన ఓ మహిళ తిరుపతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు తిరుపతి తూర్పు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదయింది. ఈ నేపథ్యంలో తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ హైకోర్టును ఆదిమూలం ఆశ్రయించారు. ఇటీవల ఈ కేసు విచారణ సందర్భంగా ఆదిమూలం తరపు న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ... మూడో వ్యక్తి ఒత్తిడితో పిటిషనర్ పై మహిళ ఫిర్యాదు చేశారని చెప్పారు. ఇది హనీట్రాప్ అని చెప్పారు. కేసును కొట్టేయాలని కోరారు.

# చేగువేరా నుంచి సనాతనధర్మం పరిరక్షకుడు... పవన్ ట్రాన్స్ ఫార్మేషన్ ఇలా...




**స్టాఫ్ రిపోర్టర్ పెన్‌పవర్ గుంటూరు, సెప్టెంబర్ 25:** పవన్ కళ్యాణ్ తన అభిమానులకు ఒక చేగువేరా. తనలోని ఒక చేగువేరా ఒక కమ్యూనిస్టు,ఒక బహుజన సానుభూతిపరుడు ఉన్నాడని జన సైనికులు భావించేవారు.పవన్ చర్యలు కూడా అలానే ఉండేది.ఆయన నటించిన సినిమాల్లో సైతం కమ్యూనిస్టు భావజాలాన్ని చూపించేవారు.తాను సినిమాల్లోకి రాక పోయి ఉంటే అడవుల్లో అన్న అయి ఉండేవాడినని చాలా సందర్భాల్లో చెప్పుకొచ్చారు పవన్. అంతలా పెనవేసుకుపోయింది కమ్యూనిజంతో ఆయన బంధం.అయితే ఇప్పుడు సనాతన ధర్మ పరిరక్షణకు అంటూ పవన్ కళ్యాణ్ కొత్త పంథాను ఎంచుకోవడం హాట్ టాపిక్ అవుతోంది. అసలు కమ్యూనిస్టుగా ఉన్న పవన్ ఆధ్యాత్మిక వేత్తగా ఎందుకు మారారు? సమాజ అవసరం కోసం మారారా? లేకుంటే రాజకీయ ప్రయోజనాల కోసం మారారా? అన్నది ఇప్పుడు చర్చకు దారితీస్తోంది. అయితే బిజెపితో జతకట్టి మత రాజకీయాలు చేస్తున్నారని పవన్ పై ప్రత్యర్థులు ఆరోపిస్తున్నారు. అయితే ఇది అనవసర రిస్క్ అని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.అయితే జనసేన ప్రజలకు అండగా నిలబడుతుందని.. ప్రజాహితమే తమ అభిమతమని తరచూ చెప్పుకునేవారు. విప్లవ కవి దాశరధి కృష్ణమాచార్యులు స్ఫూర్తితో పార్టీ సనాతన ధర్మం, సోషలిజం రెండింటితో ముందుకు సాగుతోందని చాలా సందర్భాల్లో చెప్పుకొచ్చారు పవన్. జనసేన ఆవిర్భావం నుంచి ఒక ప్లాన్ తో ముందుకు వెళ్లారు పవన్. ప్రజారాజ్యం నేర్పిన గుణపాఠాలతో జనసేన ఆవిర్భావం నుంచి జాగ్రత్త పడ్డారు. ఎక్కడా తప్పటడుగులు వేయలేదు. పరిస్థితులకు తగ్గట్టుగానే నిర్ణయాలు తీసుకున్నారు. అందులో భాగంగానే నాడు కమ్యూనిస్టులతో ముందుకు సాగారు. ఇప్పుడు వారి విరోధులు బిజెపితో కలిసి అడుగులు వేస్తున్నారు. అయితే ఈ మొత్తం వ్యవహారంలో ఎప్పటి పరిస్థితులకు తగ్గట్టు అప్పుడు నిర్ణయాలు తీసుకున్నట్టు కనిపిస్తోంది.ప్రజారాజ్యం పార్టీ ఏర్పాటు సమయంలో పవన్ చాలా యాక్టివ్ గా పని చేశారు. కానీ ఆ పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేశారు చిరంజీవి. అటు తరువాత పరిణామాలతో వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆకాల మరణం చెందారు. ఆయన వారసుడిగా రాజకీయాల్లోకి వచ్చారు జగన్. అప్పటికే తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని అడ్డగోలుగా దోచుకున్నారు అన్న ఆరోపణలు ఉన్నాయి. అదే సమయంలో రాష్ట్ర విభజన జరిగింది. నవ్యాంధ్రప్రదేశ్ కు సమర్థవంతమైన నాయకత్వం అవసరం ఏర్పడింది. ఆ సమయంలో చంద్రబాబు పవన్ మదిలో బలంగా కనిపించారు. అందుకే రాష్ట్రంలో టిడిపికి, కేంద్రంలో బిజెపికి మద్దతు తెలిపారు. రెండు చోట్ల అనుకున్న పార్టీలే అధికారంలోకి వచ్చాయి.2019 ఎన్నికల్లో జగన్ ఆడిన గేమ్ లో పావులుగా మారారు చంద్రబాబు, పవన్. జగన్ వ్యూహానికి చంద్రబాబు బిజెపికి దూరం కావాల్సి వచ్చింది. అదే సమయంలో పవన్ సైతం పునరాలోచనలో పడ్డారు. అదే సమయంలో తెలుగుదేశం పార్టీతో చేరేందుకు వీలులేని పరిస్థితి. అటువంటి క్లిష్ట సమయంలో కమ్యూనిస్టులతో ముందుకు సాగారు. ఎర్ర కండువాను మెడలో వేసుకోవాల్సి వచ్చింది. అయితే తనకు కమ్యూనిస్టు భావజాలం అంటే చాలా ఇష్టమని చెప్పుకొచ్చారు పవన్. ఒకానొక దశలో సినిమాల కంటే అడవిలో సాయుధ పోరాటం చేసే వారే మేలన్న అభిప్రాయానికి వచ్చారు కూడా పవన్. అయితే ఆ ఎన్నికల్లో వామపక్షాలతో జతకట్టినా ప్రజలు ఆహ్వానించలేదు. కనీసం పవన్ పోటీ చేసిన నియోజకవర్గాల్లో సైతం గెలిపించలేదు.అయితే వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత పరిస్థితిని ముందుగానే అంచనా వేశారు పవన్. జగన్ దుందుడుకు చర్యలను గమనించారు. అందుకే కేంద్రంలో ఉన్న బిజెపితో స్నేహం కుదుర్చుకున్నారు. అయితే ఎన్నడూ ఆ స్నేహాన్ని దుర్వినియోగపరచుకోలేదు. పవన్ కు కమ్యూనిస్టు భావజాలం ఎంత ఇష్టమో.. జాతీయ వాదం అన్న అంతే ఇష్టం. అదే సమయంలో కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ సాహస నిర్ణయాలు తీసుకున్నారు. దేశ సమైక్యతకు, సమర్థతకు పెద్దపీట వేశారు. ఈ నిర్ణయాలను ఆహ్వానించారు పవన్. అదే సమయంలో ఆధ్యాత్మికభావజాలం కూడా పవన్ లో ఎక్కువే.ఎవరికి వారు తమ మతాన్ని అభిమానిస్తూనే.. ఎదుటి మతాన్ని గౌరవించాలన్నది పవన్ ఆలోచన. తాజాగా టీటీడీ లడ్డు వివాదం నేపథ్యంలో సనాతన ధర్మం పరిరక్షణ కోసం మాట్లాడారు. అంతేతప్ప అవసరానికి, రాజకీయాల కోసం పవన్ ఎప్పుడూ మారలేదని జనసైనికులు అభిప్రాయపడుతున్నారు. ప్రత్యర్థుల ప్రచారంలో నిజం లేదని చెబుతున్నారు

# తెరపైకి మరో కొత్త అంశం... 2014-19 మధ్య నెయ్యి కల్తీ జరిగిందా



**స్టాఫ్ రిపోర్టర్ పెన్‌పవర్ తిరుమల, సెప్టెంబర్ 25:** తిరుమల శ్రీవారి ప్రసాదం లడ్డూలో కల్తీ నెయ్యి వాడినట్లు ఇటీవల జరిపిన పరీక్షల్లో తేలడం కోట్లాది భక్తులను ఆందోళనకు గురిచేసింది. అయితే కూటమి ప్రభుత్వం, ఏపీ సీఎం చంద్రబాబు ఉద్దేశపూర్వకంగానే కల్తీ నాటకాన్ని తెర మీదకు తెచ్చారని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇటీవల అన్నారు. వంద రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో ప్రజాగ్రహాన్ని డైవర్షన్ చేయడంలో భాగంగా తిరుమల వివాదాన్ని తెరపైకి తెచ్చారని జగన్ చెబుతున్నారు. ఈ క్రమంలో వైసీపీ నేతలు కూటమి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే ప్రశ్నను సంధించారు. నెయ్యిలో కల్తీని కనుక్కునే సౌకర్యాలు, సదుపాయాలు తిరుమల ల్యాబ్‌లో కూటమి నేతలు చెబుతున్నారు.. అంటే 2014-19 సమయంలోనూ కల్తీ జరిగిందని ఒప్పుకుంటారా అని వైసీపీ అధికారిక ఎక్స్ ఖాతాలో చేసిన పోస్ట్ దుమారం రేపుతోంది.'తిరుమల ల్యాబ్‌లో నెయ్యిలో కల్తీని కనుక్కునే సౌకర్యాలు, పరికరాలు లేవని అంటున్నారు. అయితే 8 ఏళ్ల క్రితం 2017లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నెయ్యి కల్తీపై ఆరోపణలు వచ్చాయి. అప్పుడు టీటీడీ ఫుడ్ సేఫ్టీ ల్యాబ్ అధికారిణిగా ఉన్న షర్మిష్ట దీనిపై స్పష్టత ఇచ్చారు. నెయ్యి తీసుకువచ్చే ప్రతి ట్యాంకర్‌కూ 3 టెస్టులు చేస్తామని, తేమలో లోపం ఉన్నా, వెజిటబుల్ ఫ్యాట్ ఉన్నా, జంతువుల ఫ్యాట్ ఉన్నా.. గుర్తిస్తామని, ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యతలేని, స్వచ్ఛత లేని నెయ్యిని తయారీకి వాడే ప్రసక్తేలేదని చెప్పారు. దీనిపై సమాధానం ఏంటి? తిరుమలలో ల్యాబ్ లేకపోతే 2014-19 మధ్య కూడా మరి ఎలాంటి నెయ్యి వాడారు? ఆరోజుల్లో కూడా కల్తీ జరిగినట్టేనని ఒప్పుకుంటారా అని' వైసీపీ పోస్ట్ చేసింది. టీటీడీ అంశంపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.తిరుమలలో ల్యాబ్ లేని కారణంగా గుజరాత్ కు పంపి టెస్టులు చేపించగా నెయ్యిలో పంది కొవ్వు, ఫిష్ ఆయిల్ లాంటివి కలిశాయని తేలిందని టీటీడీ ఇదివరకే తెలిపింది. ఏపీ సీఎం చంద్రబాబు సైతం ఇదే విషయంపై సంచలన విషయాలు వెల్లడించారు. వైసీపీ హయాంలో తిరుమల ప్రసాదాలతో పాటు ఇంకా చాలా అపచారం జరిగిందని, ఐజీ స్థాయి అధికారిని సిట్ చీఫ్ గా నియమించి విచారణ చేపడతామన్నారు. తిరుమలలో కల్తీపై విచారణ చేపట్టేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సిట్ చీఫ్‌గా గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠిని నియమించారు. విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి, కడప ఎస్పీ హర్షవర్ధన్ రాజుతో పాటు మరికొందరు పోలీసులు ఈ సిట్ బృందంలో ఉండనున్నారు. భక్తుల మనోభావాలు దెబ్బతినేలా చేయడంతో పాటు అత్యంత పవిత్రత కలిగిత తిరుమల శ్రీనివాసుడ్ని అపవిత్రం చేసేలా, ఆయనకు కళంకం తెచ్చేలా చేశారని ఆరోపణలు వస్తున్నాయి. త్వరలోనే సిట్ టీమ్ కల్తీ నెయ్యిపై విచారణ చేపట్టి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనుంది

# లైవ్ లో లడ్డూ వివాదం...

## పక్కా ప్లాన్ తో ఎన్డీయే కూటమి




**స్టాఫ్ రిపోర్టర్ పెన్‌పవర్ విజయవాడ, సెప్టెంబర్ 25:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొత్త స్ట్రాటజీకి తెరతీశారు. జగన్ అక్రమాస్తులపై ఎంత విమర్శలు చేసినా ఫలితం లేదు. అవి న్యాయస్థానాల్లో ఏళ్లుగా నలుగుతూనే ఉన్నాయి. మరోవైపు జనం కూడా నమ్మడం లేదు. అవినీతి అంటే ప్రజలు కూడా సాధారణంగానే చూడటం పరిపాటిగా మారింది. ఈ విషయాన్ని చంద్రబాబు పసిగట్టినట్లుంది. అందుకే చంద్రబాబు ఇప్పుడు హిందువల సెంటిమెంట్‌ను బలంగా జనంలోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. కమలం పార్టీ దేశ వ్యాప్తంగా విస్తరించింది ఈ కోణంలోనే. అదే వ్యూహాన్ని చంద్రబాబు నాయుడు ఇప్పుడు రాష్ట్రంలో అమలు చేస్తున్నట్లు కనపడుతుంది. దీంతో వైఎస్ జగన్ ఇక రాజకీయంగా కోలుకోలేరన్నది విశ్లేషకుల అంచనా. ఎందుకంటే తిరుమల లడ్డూ వివాదాన్ని వదిలిపెట్టకుండా ఆయన దాని వెంట పడుతున్నారు. ఒకటి కాదు రెండు కాదు.. తిరుమల, సింహాచలం, అన్నవరం ఇలా అన్ని దేవాలయాల్లో సంప్రోక్షణ జరిపి గత ప్రభుత్వంలో అరాచకాలు జరిగాయని, తప్పులు జరిగాయనే భావన ప్రజల్లోకి చొప్పించే ప్రయత్నం చేస్తున్నారు. సెంటిమెంట్‌తో జనాలను సులువుగా లాక్ చేయవచ్చు. అలాగే భక్తితో కూడా ప్రజలను సులువుగా ఒకరిపై ద్వేషం తెప్పించవచ్చు. మరొకరిపై ప్రేమను కూడా కురపించవచ్చు. జాతీయ స్థాయిలో హిందువుల మనోభావాలంటూ బీజేపీ ఎలా ఎదిగిందో.. ఆంధ్రప్రదేశ్ లో జగన్ ను క్షేత్రస్థాయిలో దెబ్బతీయాలంటే ఆలయాలే ప్రధానమన్న నిర్ణయానికి చంద్రబాబు వచ్చినట్లు కనపడుతుంది. అందుకే తిరుమల లడ్డూలో నెయ్యి కల్తీ విధానాన్ని పెద్దది చేశారు. రచ్చ రచ్చ చేస్తున్నారు. స్పెషల్ ఇన్విస్టిగేషన్ టీం వేశారు. తిరుమల ఆలయంలో అపవిత్రతత జరిగిపోయిందన్న కలరింగ్ బాగానే ఇచ్చారు. దీనికి మిత్రపక్షమైన పవన్ కల్యాణ? కూడా సహకరిస్తున్నారు. మరో మిత్ర పక్షం బీజేపీ పెద్దగా స్పందించకపోయినా పవన్ కల్యాణ్ మాత్రం ప్రాయశ్చిత్త దీక్ష పేరుతో రోజూ ఏదో ఒక కార్యక్రమం చేస్తూ ఈ లడ్డూ వివాదం లైవ్ లో ఉండేలా చూస్తూ చంద్రబాబుకు నేరుగా సహకరిస్తున్నారు. దుర్గగుడి మెట్లను శుభ్రం చేయడమే కాకుండా వైసీపీ నేతలకు దుర్గగుడి నుంచే వార్నింగ్ ఇచ్చారు. ఇలా ఇటు చంద్రబాబు, అటు పవన్ కల్యాణ్‌లు మాత్రం వైసీపీని రాజకీయంగా వెనక్కు నెట్టే ప్రయత్నం బాగానే చేస్తున్నట్లు కనపడుతుందిమరోవైపు చంద్రబాబు ఎక్స్ లో కూడా కొద్ది సేపటి క్రితం చేసిన ట్వీట్ కూడా జగన్ ను ఇరకాటంలోకి నెట్టేది లా ఉంది. తిరుమలకు వెళ్లిన జగన్ ఎందుకు డిక్లరేషన్ ఇవ్వలేదని ప్రశ్నించారు. ఇతర మతస్థులు తిరుమలకు వెళ్లవచ్చని, వారు వెళితే స్వామివారిని దర్శించుకునే సమయంలో డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుందన్న సంగతి జగన్కు తెలియదా? అని చంద్రబాబు జగన్ నిలదీశారు. సంప్రదాయాన్ని జగన్ తుంగలో కుక్కి జగన్ తిరుమల పవిత్రను కాలరాశారంటూ చంద్రబాబు మండిపడ్డారు. సంప్రదాయాలను గౌరవించకపోతే తిరుమల ఎందుకు వెళ్లాలని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అనేక దేవాలయాల్లో జరిగిన ఘటనల పట్ల కూడా జగన్ నిర్లక్ష్యంగా వ్యవహరించారంటూ చంద్రబాబు ఫైర్ అయ్యారు. మొత్తం చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు కలసి జగన్ ను కోలుకోకుండా చేసేందుకు గట్టి ప్రయత్నాలే చేస్తున్నట్లు కనపడుతుంది.

### రోజాకు చుక్కలు చూపించిన నెట్ జన్లు

మాజీ మంత్రి రోజాకు నెటిజన్లు దిమ్మతిరిగే షాక్ ఇచ్చారు. ఆమె తిరుమల గురించి పెట్టిన రెండు పోల్స్ కు నెటిజన్ల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో వెంటనే వాటిని డిలీట్ చేశారు. ప్రస్తుతం నెటిజన్లు ఆమె డిలీట్ చేసిన పోల్స్ స్క్రీన్ షాట్స్ తీసి రోజాను ఆటాడేసుకుంటున్నారు. జగన్ పరువును మీరే తీస్తున్నారంటూ తిట్టిపోస్తున్నారు.వైఎస్ జగన్ ప్రభుత్వం మంత్రిగా పని చేసిన రోజా.. తాజా ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయారు. ఆ తర్వాత రోజా జనాలకు కనిపించకుండా పోయారు. గత కొంతకాలంగా చెన్నైలోనే గడుపుతున్నారు. తరచుగా ఆమె ఏపీకి వచ్చి వెళ్తున్నారు. గత కొద్ది రోజులుగా తిరుమల లడ్డూ వివాదం చెలరేగడంతో ఆమె స్పందించారు. గత ప్రభుత్వ పెద్దలు తిరుమల లడ్డును అపవిత్రం చేశారనే చర్చ రోజుగా సాగుతున్న నేపథ్యంలో సోషల్ మీడియాలో ఆమె రెండు పోల్స్ పెట్టారు. తొలుత తిరుమలలో ఎవరి పాలన బాగుంది? అంటూ పోల్ పెట్టారు. 24 గంటల్లో ఆ పోస్టుకు ఏకంగా 19 వేల మంది ఓట్లు వేశారు. ఆశ్చర్యకరంగా ఈ పోల్ లో 76 శాతం మంది చంద్రబాబు నాయుడు పాలన బాగుందని ఓట్ చేయగా, 24 శాతం మంది జగన్ పాలన బాగుందని ఓట్ చేశారు. ఊహించని విధంగా జగన్ కు వ్యతిరేకంగా నెటిజన్ల ఓటింగ్ రావడంతో రోజా షాక్ అయ్యారు. వెంటనే ఆ పోల్ ను డిలీట్ చేశారు.తొలి పోల్ కు నెటిజన్ల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చిన నేపథ్యంలో రోజా మరో పోల్ పెట్టారు. తిరుమల లడ్డు ప్రసాదం కల్తీ వ్యవహారంలో తప్పు ఎవరిది? అని పోల్ పెట్టారు. ఆప్షన్స్ గా సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మాజీ సీఎం జగన్ అనే ఆప్షన్స్ ఇచ్చారు. ఈ పోల్ కు సైతం 24 గంటల్లో 62 వేలకు పైగా నెటిజన్లు ఓటింగ్ లో పాల్గొన్నారు. ఇందులో 72 శాతం మంది నెటిజన్లు మాజీ సీఎం జగన్ వల్లే తిరుమల లడ్డూ కల్తీ జరిగిందని ఓట్ చేశారు. 21 శాతం మంది చంద్రబాబు అంటూ ఓట్ చేశారు. మరో 7 శాతం మంది పవన్ కల్యాణ్ వల్ల లడ్డూ కల్తీ జరిగిందని ఓట్ చేశారు. రెండో పోల్ లోనూ నెటిజన్ల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో మళ్లీ షాక్ అయ్యారు. వెంటనే ఈపోల్ ను కూడా రోజా డిలీట్ చేశారు. అంతేకాదు, పోల్ ఛానెల్ ను కూడా ఆమె డిలీట్ చేశారు.తిరుమలపై రోజా పెట్టిన రెండు పోల్స్ డిలీట్ చేయడంతో నెటిజన్లు ఆమెను తీవ్రంగా ట్రోల్ చేస్తున్నారు. ఆమె పోల్స్ కు సంబంధించిన స్క్రీన్ షాట్ల తీసి సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నారు. రోజాపై ఓ రేంజిలో సటైర్లు వస్తున్నారు.

# విజయ్‌పాల్ ను వెంటాడుతున్న మరో కేసు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్‌పవర్ విజయవాడ, సెప్టెంబర్ 25:** వైఎస్ఆర్‌సీపీ నేతలతో పాటు ఆ పార్టీ ప్రభుత్వ హయాంలో కీలకంగా వ్యవహరించిన అధికారులకూ చిక్కులు తప్పడం లేదు. తాజాగా సీఐడీలో పని చేసి రిటైరైన విజయ్‌పాల్‌కు హైకోర్టు ముందస్తు బెయిల్ నిరాకరించింది. రఘురామ ఫిర్యాదుపై కేసు నమోదు చేసినప్పటి నుంచి విజయ్ పాల్ అందుబాటులో లేరు. పోలీసులు పలుమార్లు నోటీసులు ఇచ్చేందుకు ప్రయత్నించినా ఆయన స్పందించలేదు. ఆయన కుటుంబసభ్యులు కూడా విజయ్ పాల్ గురించిన సమాచారం ఇవ్వలేదు. ఈ విషయాన్ని హైకోర్టు దృష్టికి పోలీసుల తరపు న్యాయవాది తీసుకెళ్లారు. పలుమార్లు విచారణ తర్వాత ముందస్తు బెయిల్ తిరస్కరిస్తూ హైకోర్టు తీర్పు చెప్పింది. ప్రస్తుతం విజయ్ పాల్ ఎక్కడ ఉన్నారో పోలీసులకు తెలియడం లేదు. ముందస్తు బెయిల్ కూడా హైకోర్టు నిరాకరించినందున ఆయనను అరెస్టు చేసే అవకాశం ఉంది. ఆయన గత ప్రభుత్వ హయాంలోనే రిటైర్ అయ్యారు అయితే సీఐడీలో ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీగా రిటైర్మెంట్ అనంతరం నియమించారు. ఆ తర్వాత రఘురామకృష్ణరాజు మీడియాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని ఇది రాజద్రోహం అని .. సుమోటోగా విజయ్ పాల్ కేసు నమోదు చశారు. హైదరాబాద్‌లో పుట్టిన రోజు జరుపుకుంటున్న రఘురామకృష్ణరాజును అరెస్టు చేసి ఏపీకి తీసుకెళ్లారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసిన విషయం కానీ.. నోటీసులు ఇవ్వడం కానీ చేయలేదని ఉద్దేశపూర్వకంగా తనను కిడ్నాప్ చేసినట్లుగా తీసుకెళ్లారని రఘురామ ఆరోపిస్తున్నారు. సాధారణంగా హైదరాబాద్‌లో అరెస్టు చేస్తే.. అక్కడ కోర్టులో హాజరు పరిచి ట్రాన్సిట్ వారెంట్ మీద తీసుకెళ్తారు.. అది కూడా చేయలేదని.. అరెస్టు చేసిన రోజు రాత్రి సీఐడీ ఆఫీసులో థర్డ్ డిగ్రీ ప్రయోగించారని రఘురామ కోర్టులో న్యాయమూర్తికి తెలిపారు. దాంతో న్యాయమూర్తి .. వైద్య పరీక్షలకు ఆదేశించారు. గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య రిపోర్టులన్నీ తారుమారు చేశారని ఆరోపణలు రావడంతో సికింద్రాబాద్ సైనిక ఆస్పత్రిలో టెస్టులు చేయించారు. అక్కడ రఘురామకు గాయాలు ఉన్నట్లుగా రిపోర్టు రావడంతో సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. తనపై కస్టోడియల్ టార్చర్ విషయంలో సీబీఐ విచారణ కోసం ఇప్పటికే హైకోర్టులో రఘురామ పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌పై ఇంకా నిర్ణయం రాలేదు. ఈ లోపు ప్రభుత్వం మారడంతో తనను అక్రమంగా అరెస్టు చేసి హత్య చేసేందుకు ప్రయత్నించారనిగుంటూరు ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఈ కేసులో మాజీ సీఎం జగన్ తో పాటు.. పీఎస్ఆర్ ఆంజనేయులు, సీఐడీ మాజీ డీజీ సునీల్ కుమార్ కూడా ఉన్నారు. వారు ఇంకా ముందస్తు బెయిల్ పిటిషన్లు దాఖలు చేసుకోలేదు. విజయ్ పాల్ ముందస్తు బెయిల్ పిటిషన్ ను తిరస్కరించినందున వీరికి కూడా చిక్కులు తప్పవని భావిస్తున్నారు.

# పిడుగుపాటుతో ఇద్దరు మృతి



**భద్రాద్రి కొత్తగూడెం, పెన్‌పవర్ సెప్టెంబర్ 25:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం జగ్గారం గ్రామంలో విషాదం నెలకొంది.పిడుగుపాటుకు గురై ఇద్దరు యువతులు మృతి చెందారు.

గ్రామానికి సమీపంలోని అరటి తోటలో పనికి వెళ్ళిన క్రమంలో పిడుగుపాటుకు గురై ఇద్దరు మృతి చెందగా, మరో ముగ్గురికి గాయాలయ్యాయి. తోటలో పనిచేస్తున్న క్రమంలో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురుస్తుండటంతో బయటకు వచ్చిన కూలీలు ఆటో కోసం వేచి చూస్తున్న క్రమంలో పిడుగుపాటుకు గురయ్యారు. దీంతో సున్నం అనూష,కట్టం నాగశ్రీ లు అక్కడికక్కడే మృతిచెందగా రాజమ్మ,సీతమ్మ,రత్తమ్మ అనే ముగ్గురు మహిళ కూలీలకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను సత్తుపల్లిలోని ప్రైవేట్ హాస్పటల్ కు తరలించి చికిత్స అందిస్తున్నారు. పిడుగుపాటుతో ఇద్దరు మృతి చెందటంతో గ్రామంలో విషాదం నెలకొంది..

# ఆ...ధర్మారెడ్డి ఎక్కడ




**స్టాఫ్ రిపోర్టర్ పెన్‌పవర్ తిరుమల, సెప్టెంబర్ 25:** వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డులో వాడిన నెయ్యిలో కల్తీ జరిగిందని.. అందులో జంతువుల కొవ్వుల తాలూకు అవశేషాలు ఉన్నాయని కూటమి ప్రభుత్వం చేసిన ఆరోపణలు, బయటపెట్టిన ల్యాబ్ రిపోర్టులు ఎంత సంచలనం రేపుతున్నాయో తెలిసిందే. నాలుగైదు రోజులుగా దేశవ్యాప్తంగా ఈ అంశం చర్చనీయాంశం అవుతోంది. జాతీయ మీడియా సైతం ఈ విషయం మీద చర్చలు పెట్టింది.తిరుమల శ్రీవారిని దేశవ్యాప్తంగా కొలిచే భక్తులు ఈ విషయమై విస్మయం వ్యక్తం చేస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహా వైసీపీ నేతలు ఈ విషయమై ఎదురు దాడి చేసే ప్రయత్నం చేసినా వారి వాదన తర్కానికి నిలవడం లేదు. రోజు రోజుకూ ఈ ఇష్యూలో వైసీపీ ఇమేజ్ డ్యామేజ్ అవుతోంది. ఐతే వైసీపీని ఇంతగా ఇబ్బందిపెడుతున్న అంశం మీద అసలైన బాధ్యుడు స్పందించకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది.గత ఐదేళ్లు టీటీడీ ఛైర్మన్లుగా ఉన్న వైసీపీ నేతలను మించి కొండ మీద ఎక్కువ ఆధిపత్యం చలాయించింది జగన్‌కు అత్యంత ఇష్టుడైన ధర్మారెడ్డి. టీటీడీ జేఈవో పదవిలో ఆయన అంతులేని అధికారాన్ని అనుభవించారు. కొండ మీద అన్నీ ఆయన కనుసల్లోనే జరిగేవి. జగన్ ధర్మారెడ్డికి ఎక్కడలేని ప్రాధాన్యం ఇచ్చేవారు. పదవీ కాలం ముగిశాక కూడా కొనసాగించడానికే చూశారు. అలాంటి వ్యక్తి తాను చక్రం తిప్పిన రోజుల్లో జరిగిన తప్పుల గురించి వస్తున్న ఆరోపణల మీద ఏమీ స్పందించకుండా సైలెంట్‌గా ఉండడం ఆశ్చర్యం కలిగిస్తోంది.ఒకవేళ వైసీపీ హయాంలో నెయ్యి కల్తీ జరిగి, లడ్డు నాణ్యత దెబ్బ తినడం వాస్తవం అయితే.. అందుకు బాధ్యత వహించాల్సిన వ్యక్తుల్లో ధర్మారెడ్డి కూడా ఒకరు. తనకు జగన్ అంతగా ప్రాధాన్యం ఇచ్చినపుడు.. ఇప్పుడు ఆయనతో పాటు పార్టీకి ఇంత డ్యామేజ్ జరుగుతుంటే కనీసం ఈ ఆరోపణలను ఆయన ఖండించకపోవడం, వివరణ ఇవ్వకపోవడం విడ్డూరం. మరి ధర్మారెడ్డి ఎప్పుడు బయటికి వచ్చి ఈ విషయం మీద మాట్లాడతారో చూడాలి.

# టీటీడీ ఛైర్మన్ గా ఎన్వీ రమణ..?



**స్టాఫ్ రిపోర్టర్ పెన్‌పవర్ విజయవాడ, సెప్టెంబర్ 25:** టీటీడీ లడ్డు వివాదం నేపథ్యంలో కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందా? టీటీడీ ట్రస్ట్ బోర్డును ఏర్పాటు చేయనుందా? రాజకీయాలతో సంబంధం లేని వ్యక్తులకు ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ గా నియమించనుందా? ఈ మేరకు నిర్ణయం జరిగిపోయిందా? మూడు పార్టీలు సమ్మతించాయా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు అవుతోంది. కానీ ఇంతవరకు టీటీడీ ట్రస్ట్ బోర్డు నియామకం చేపట్టలేదు. అదిగో ఇదిగో అంటూ కాలయాపన జరిగింది. రకరకాల పేర్లు తెరపైకి వచ్చాయి. తొలుత జనసేనకు చెందిన మెగా బ్రదర్ నాగబాబు పేరు ప్రస్తావనకు వచ్చింది. కానీ ఆయన రాజ్యసభ పై ఆశలు పెట్టుకోవడంతో అదంతా ప్రచారం అని తేలిపోయింది. మరోవైపు అశోక్ గజపతి రాజు పేరు వినిపించింది. ఆయన సైతం గవర్నర్ పోస్ట్ కోసం ఎదురు చూస్తున్నట్లు తెలుస్తోంది. మధ్యలో సినీ నటుడు మురళీమోహన్, టీవీ5 అధినేత బిఆర్ నాయుడు పేర్లు ప్రధానంగా వినిపించాయి. కానీ ఎవరిని నియమించలేదు.టిటిడి ఛైర్మన్ పోస్ట్ అంటే క్యాబినెట్ హోదా తో సమానం. ఎన్నో రకాల ప్రోటోకాల్, గౌరవ మర్యాదలు ఆ పోస్టుకు ఉంటాయి. అందుకే ఆ పదవిని దక్కించుకునేందుకు చాలామంది ఆసక్తి చూపుతారు. ప్రభుత్వాల అధినేతల సైతం తమ అస్మదీయులను ఆ పదవిలో కూర్చోబెట్టాలని చూస్తారు. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ బాబాయ్ వై వి సుబ్బారెడ్డి కి ఆ పదవి దక్కింది. కానీ చివరి ఏడాది రాజకీయ కారణాల దృష్ట్యా భూమన కరుణాకర్ రెడ్డికి అవకాశం ఇచ్చారు జగన్. కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. వంద రోజులు దాటుతున్నా టీటీడీ ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ ఎంపిక మాత్రం జరగలేదు.రాష్ట్రంలో మూడు పార్టీల ఉమ్మడి ప్రభుత్వం ఉంది. టిటిడి ఛైర్మన్ పోస్ట్ ను మూడు పార్టీలు ఆశిస్తున్నాయి. కానీ ఆ పదవి టిడిపికి దక్కే అవకాశం ఉంది. కానీ ఆశావహుల జాబితా మాత్రం అధికంగా ఉంది. దేవుడు సేవ చేసేందుకు నేతలు ముందుకు వస్తున్నారు. అందులో మీడియా, చిత్ర పరిశ్రమకు చెందిన వారు ఎక్కువగా ఉన్నారు. దీంతో సీఎం చంద్రబాబు ఎటు నిర్ణయం తీసుకోలేకపోతున్నారు. అందుకే తీవ్ర జాప్యం జరుగుతోంది. కొన్ని రకాల నామినేటెడ్ పోస్టుల ప్రకటన వచ్చినా.. టీటీడీ ట్రస్ట్ బోర్డు విషయంలో మాత్రం ఎటువంటి నిర్ణయం వెల్లడించలేదు.అయితే విశ్వసనీయ సమాచారం మేరకు టీటీడీ ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ గా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన ఎన్వి రమణ పేరు ఖరారు చేసినట్లు సమాచారం. రాష్ట్రం నుంచి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఎంపికయ్యారు ఎన్వి రమణ. తెలుగుదేశం పార్టీతో మంచి సంబంధాలు ఉండేవి. పూర్వాశ్రమంలో టిడిపి లీగల్ సెల్ కు సేవలందించారు. అందుకే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులైన సమయంలో.. వైసీపీ అధికారంలో ఉంది. జగన్ సీఎం గా ఉన్నారు. అప్పట్లో ఆయన నియామకంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ జగన్ లేఖ రాసినట్లు ప్రచారం జరిగింది. అయితే ఎన్వి రమణ తో చంద్రబాబుకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. టీటీడీ వివాదాలు జరుగుతున్న దృష్ట్యా.. ఒక న్యాయ నిపుణుడికి ఛైర్మన్ గా అవకాసం ఇస్తే మంచి సంకేతాలు వెళ్లే అవకాశం ఉంది. ఒకటి రెండు రోజుల్లో దీనిపై ప్రకటన వచ్చే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# ముంబై స్క్వాడ్ వచ్చేసింది.. స్టార్ ప్లేయర్లతో పటిష్టంగా రహానే సేన



ఇరానీ ట్రోఫీలో భాగంగా ముంబై జట్టును ముంబై క్రికెట్ అసోసియేషన్ మంగళవారం(సెప్టెంబర్ 24) ప్రకటించింది. రంజీ ట్రోఫీలో ముంబైకి కెప్టెన్సీ చేసిన టీమిండియా సీనియర్ ప్లేయర్ అజింక్య రహానేకు కెప్టెన్సీ అప్పగించారు. శస్త్ర చికిత్స తర్వాత చాలా నెలల తర్వాత శార్దూల్ ఠాకూర్ ఈ మ్యాచ్ ఆడనున్నాడు. శ్రేయాస్ అయ్యర్, ముషీర్ ఖాన్, షామ్స్ ములానీ, తనుష్ కొటియన్, పృథ్వీ షా లాంటి స్టార్ ప్లేయర్లతో ముంబై స్క్వాడ్ పటిష్టంగా కనిపిస్తుంది. ప్రస్తుతం భారత జట్టు స్క్వాడ్ లో ఉన్న సర్ఫరాజ్ ఇరానీ కప్ కోసం కాన్పూర్ నుండి లక్నోకు వెళ్లే అవకాశముంది.

లక్నో వేదికగా భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి ఎకానా క్రికెట్ స్టేడియంలో అక్టోబర్ 1 నుంచి 5 వరకు జరుగుతుంది. రంజీ ట్రోఫీ విన్నర్ ముంబైతో ఈ మ్యాచ్ లో రెస్టాఫ్ ఇండియా తలబడుతుంది. మరోవైపు రంజీ చాంపియన్స్ ముంబైతో లక్నోలో జరిగే ఇరాన్ కప్ మ్యాచ్‌లో రెస్టాఫ్ ఇండియా కెప్టెన్‌గా రుతురాజ్ గైక్వాడ్ ఎంపికయ్యాడు. ఈ టీమ్‌లో ఆంధ్ర క్రికెటర్ రికీ భుయ్‌కు చోటు దక్కింది. కాగా, టీమిండియా నుంచి రిలీజ్ అయితే సర్ఫరాజ్ తన హోమ్ టీమ్ ముంబైకి, జురెల్, దయాల్ రెస్ట్ టీమ్‌కు ఆడతారని బీసీసీఐ తెలిపింది.

ఇరానీ ట్రోఫీని చివరి మూడు సార్లు రెస్టాఫ్ ఇండియానే గెలిచింది. ముంబై చివరిసారిగా 1998 లో ఇరానీ కప్ ను అందుకుంది. ఈ సారి స్టార్ ప్లేయర్లు అందరూ అందుబాటులో ఉండడంతో ముంబై టైటిల్ గెలిచే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

**ఇరానీ కప్ మ్యాచ్ కు ముంబై జట్టు:**
అజింక్యా రహానే, పృథ్వీ షా , ఆయుష్ మ్హాత్రే, ముషీర్ ఖాన్, శ్రేయాస్ అయ్యర్, సిద్ధేష్ లాడ్, సూర్యాంశ్ షెడ్గే, హార్దిక్ తమోర్ (వికెట్ కీపర్) సిధాంత్ అద్ధత్రావ్, షమ్స్ ములానీ, తనుష్ కోటియన్, హిమాన్షు సింగ్, శార్దూల్ ఠాకూర్, మోహిత్ అ. జునేద్ ఖాన్, రాయ్స్టన్ డయాస్

# ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్..పాక్ జట్టులో 37 ఏళ్ళ స్పిన్నర్‌కు చోటు

అక్టోబరు 7 నుంచి స్వదేశంలో పాకిస్థాన్ ఇంగ్లండ్‌తో మూడు టెస్ట్ మ్యాచ్ ల సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్ భాగంగా తొలి టెస్టుకు 15 మంది సభ్యులతో కూడిన జట్టును పాకిస్థాన్ జట్టును మంగళవారం( సెప్టెంబర్ 24) ప్రకటించారు. కెప్టెన్ గా విఫలమవుతున్న షాన్ మసూద్ కే సారధ్య బాధ్యతలు అప్పగించారు. సౌద్ షకీల్ ను వైస్ కెప్టెన్ గా ఎంపిక చేశారు. అక్టోబర్ 7 న ప్రారంభం కానున్న ఈ సిరీస్ లో తొలి రెండు టెస్టులు ముల్తాన్ వేదికగా జరుగుతాయి. మూడో టెస్ట్ రావల్పిండి క్రికెట్ స్టేడియంలో జరగనుంది.

పేలవమైన ఫామ్ కారణంగా ఈ నెల ప్రారంభంలో బంగ్లాదేశ్‌తో జరిగిన రెండో టెస్ట్‌కు తొలగించబడిన అఫ్రిది.. ఇంగ్లాండ్ తో ముల్తాన్ వేదికగా జరగబోయే తొలి టెస్ట్‌కు తిరిగి జట్టులోకి వచ్చాడు. బంగ్లాదేశ్‌తో జరిగిన రెండు టెస్టులకు ఎంపిక చేయని లెఫ్టార్మ్ స్పిన్నర్ 37 ఏళ్ళ నోమన్ అలీకి జట్టులో చోటు దక్కించుకున్నాడు.గాయం నుంచి ఇంకా కోలుకోని పేస్ బౌలర్ ఖుర్రమ్ షెహజాద్ స్థానంలో అలీని తీసుకున్నారు. ఒకరిద్దరు ఆటగాళ్లు ప్రస్తుతం పాక్ ఆటగాళ్లు అందరూ ఛాంపియన్స్ కప్‌లో జరుగుతున్న ప్లే ఆఫ్స్‌లో ఆడుతున్నారు.

**పాకిస్థాన్ టెస్టు జట్టు:**





షాన్ మసూద్ (కెప్టెన్), సౌద్ షకీల్ (వైస్ కెప్టెన్), బాబర్ ఆజం, ముహమ్మద్ రిజ్వాన్, అబ్దుల్లా షఫీక్, ముహమ్మద్ హురైరా, సైమ్ అయూబ్, సల్మాన్ అలీ అఘా, సర్ఫరాజ్ అహ్మద్, అమీర్ జమాల్, నోమన్ అలీ, అబ్రార్ అహ్మద్, మీర్ హమ్జా, షాహీన్ షా అఫ్రిది, నసీమ్ షా

# ఇంగ్లాండ్‌ను నిలబెట్టిన బ్రూక్.. తొలి సెంచరీతోనే రికార్డ్





ఇంగ్లాండ్ యువ బ్యాటర్ హ్యారీ బ్రూక్ సెంచరీతో ఇంగ్లాండ్ మూడో వన్డేలో విజయం సాధించింది. దీంతో 5 వన్డేల సిరీస్ లో ఆశలు సజీవంగా ఉంచుకుంది. సిరీస్ లో నిలవాలంటే ఖచ్చితంగా గెలిచి తీరాల్సిన మ్యాచ్ లో బ్రూక్ కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడి ఇంగ్లాండ్ కు విజయాన్ని అందించాడు. 94 బంతుల్లో 13 ఫోర్లు.. 2 సిక్సర్లతో 110 పరుగులు చేసి వన్డే కెరీర్ లో తొలి సెంచరీని నమోదు చేశాడు. బట్లర్ గైర్హాజరీతో ఇంగ్లాండ్ కెప్టెన్ బాధ్యతలు చేపట్టిన బ్రూక్..తన తొలి సెంచరీతో రికార్డ్ పట్టేశాడు. అతి చిన్న వయసులో ఇంగ్లాండ్ తరపున వన్డేల్లో సెంచరీ చేసిన ఆటగాడిగా నిలిచాడు. 25 సంవత్సరాల 215 రోజుల వయస్సులో బ్రూక్ సెంచరీ సాధించాడు. టెస్టుల్లో సూపర్ ఫామ్ తో దూసుకెళ్తున్న ఈ యువ ప్లేయర్ వన్డేల్లోనో అదే జోరు కొనసాగిస్తున్నాడు. ఇక తొలి రెండు వన్డేలు గెలిచిన ఆస్ట్రేలియా.. మూడో వన్డేలో ఓడిపోయింది. మంగళవారం (సెప్టెంబర్ 24) దీంతో సిరీస్ లో 2-1 ఆధిక్యంలో నిలిచింది. ఈ మ్యాచ్ కు ముందు వరుసగా 14 వన్డే మ్యాచ్ ల్లో గెలిచి ఆసీస్ జైత్రయాత్రకు ఇంగ్లాండ్ బ్రేక్ వేసింది.

ఈ మ్యాచ్ విషయానికి వస్తే మొదట బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 304 పరుగులు చేసింది. వికెట్ కీపర్ అలెక్స్ కారీ కేవలం 65 బంతుల్లోనే అజేయంగా 77 పరుగులు చేశాడు. సీనియర్ ప్లేయర్ స్టీవ్ స్మిత్ 60 పరుగులతో రాణించాడు. మాక్స్‌వెల్ (30) ఆరోన్ హార్డీ (44) పర్వాలేదనిపించారు. లక్ష్య ఛేదనలో ఇంగ్లాండ్ 37.4 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 254 స్కోర్ చేసింది. బ్రూక్ (110) సెంచరీకి తోడు జాక్స్ (84) హాఫ్ సెంచరీతో రాణించాడు. ఈ సమయంలో వర్షం రావడంతో డక్ వర్త్ లూయిస్ స్కోరింగ్ పద్ధతి ప్రకారం ఇంగ్లండ్‌ను 46 పరుగుల తేడాతో విజేతగా ప్రకటించారు.

# భర్తను 'మేనికార్న్' అంది.. అలా అనొచ్చా అదితీ?



అదితి రావ్ హైదరీ - సిద్ధార్థ్ జంట ప్రేమాయణం, పెళ్లి వ్యవహారం తెలిసినవే. తెలంగాణలోని 400 ఏళ్ల నాటి గుడిలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, సన్నిహితులు సమక్షంలో పెళ్లి చేసుకున్నారు. సినీసెలబ్రిటీలు సహా అభిమానులు ఈ జంటను ఆశీర్వదించారు. మహాసముద్రం సెట్స్‌లో కలుసుకున్న తర్వాత ప్రేమలో పడిన ఈ జంట, కొన్నేళ్ల పాటు డేటింగ్ లో ఉంది. ఎట్టకేలకు పెళ్లితో ఒకటైంది. ఆ ఇద్దరి మధ్యా రొమాన్స్ ఒక రేంజులో వర్కవుటవుతోంది. వారు ఒకరిని మించి ఒకరు చిలిపి. ఇద్దరి మధ్యా సరసం ఒక రేంజులో కనెక్టవుతోంది. ఇప్పుడు అదితీ తన సఖుడిని %-%మేనికార్న్%-% అని కామెంట్ చేయడం చర్చగా మారింది. అదితీ తన భర్తను ఆ పేరుతో ఎందుకు పిలుస్తుందో తెలుసా? అయితే ఈ ముద్దుపేరు %-%మేనికార్న్%-% ఎలా పుట్టిందో కారణం వెతికితే.. గలాట్టా ఇండియాతో త్రోబాక్ ఇంటర్వ్యూలో అదితీ అసలు విషయం చెప్పింది. తనూజా డబీర్ నన్ను %-%యునికార్న్%-% అని పిలుస్తుంది. కాబట్టి ఆమె జూనికార్న్ అని చెప్పింది. ఆమె సిద్ధు (సిద్ధార్థ్)ని కలిసినప్పుడు %-%ఓహ్ మై గాడ్ యునికార్న్%-% మీరు మీ %-%మేనికార్న్%-%ని కనుగొన్నారు అని అంది. అందుకే అతడిని అలా పిలుస్తాను%--% అని అదితీ అసలు కథ చెప్పింది. అదితి రావ్ హైదరి తన భర్త సిద్ధార్థ్‌కు ఇదివరకూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపినప్పుడు మొదటిసారిగా మానికార్న్ అని వ్యాఖ్యానించింది. %--%హ్యాపీయెస్ట్ బర్త్ డే నా మేనికార్న్, అంతులేని నవ్వు.. అద్భుత ఆనందానికి, శక్తికి నిర్వచనం.. అంటూ రాసింది. అదితి తాను సిద్ధార్థ్ కి %-%ఎప్పటికీ ఛీర్‌లీడర్%-% అని కూడా అంది.

## మౌని రాయ్ చీరకు గ్లామర్ జోడించింది



## కంగనా శర్మ: చిక్ ట్రైల్‌బ్లేజర్



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com